


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 10 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 295 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## హామీలపై ప్రశ్నిస్తే ఉలుకెందుకు?

బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వర్‌రావు



• 2లో

# వ్యాపార అవకాశాలను ఒడిసిపట్టండి

**రాష్ట్రంలో రియల్, ఫర్నిచర్, కన్స్యూమర్ గూడ్స్ వ్యాపార అవకాశాలు పుష్కలం**
**గోద్రేజ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**పాఠశాలల్లో మొబైల్ టాయిలెట్లు నిర్మిస్తాం**
**మంత్రి కొండా సురేఖతో కోకాకోలా ప్రతినిధులు**



మిగతా 2 లో..

**హైదరాబాద్, జనవరి 9 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో రియల్ ఎస్టేట్, ఫర్నిచర్, కన్స్యూమర్ గూడ్స్ రంగాల్లో ఉన్న అపార అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి గోద్రేజ్ కంపెనీ ప్రతినిధులను కోరారు. ఇప్పటికే కంపెనీ చేపట్టిన ఆయిల్ పామ్, డెయిరీ వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. గోద్రేజ్ అగ్రోవెట్ కంపెనీ ప్రతినిధి బృందం మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయింది.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సిల్ డెవలప్‌మెంట్‌ను ప్రోత్సహించాలని సూచించారు. గోద్రేజ్ కంపెనీ ఇప్పటికే తెలంగాణలో పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నది. వంట నూనెలు, డెయిరీ, ఆగ్రో, వెటర్నరీ సర్వీసెస్, ఆగ్రో కెమికల్స్, పశువుల దాణా తదితర రంగాల్లో వ్యాపారం చేస్తున్నది. మలేషియాకు చెందిన సిమ్ డార్బీ కంపెనీతో కలిసి ఖమ్మం జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తున్నది. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి, గోద్రేజ్ అగ్రోవెట్ ఎండీ బలరాంసింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పులులపై విష ప్రయోగం?

**టెరిటోరియల్ ఫైట్‌గా ప్రకటనపై అనుమానాలు**
**రంగంలోకి నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ**



**హైదరాబాద్, జనవరి 9 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలోని రెండు పులుల వరుస మృత్యువాత ఘటనలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. అరుదైన వన్యప్రాణులను సంరక్షించాల్సిన రాష్ట్ర అటవీశాఖ వైఖరిపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆధిపత్య పోరు వల్ల పులులు మృత్యువాత పడలేదని తేలింది. విషప్రయోగం జరిగిందా, పశువుకు, పులికి మధ్య జరిగిన పోరులో చనిపోయాయా, ఎవరైనా కావాలని కొట్టి చంపారా? అన్నది తేలాల్సి ఉన్నది.
కుమ్రంభీం జిల్లా కాగజ్‌నగర్ కారిడార్ దరిగాం అటవీ ప్రాంతంలోని గొందిలో మూడురోజుల వ్యవధిలో రెండు పులులు మృతి చెందాయి. ఆడపులి మరణించినప్పుడు టెరిటోరియల్ ఫైట్ జరిగినట్టు అటవీశాఖ అధికారులు ప్రకటించారు. డిసెంబర్ 27న పశువులపై పులి దాడికి

మిగతా 2 లో..

# ధరణిపై అధ్యయన కమిటీ

**పోర్టల్ సమస్యలపై నలుగురు సభ్యులతో ఏర్పాటు**




• 2లో

# ఎన్నికలలోపే సంక్షేమ పథకాలు

**నిజమైన లబ్ధిదారులకు అందాలి**
**త్వరలో ఇందిరమ్మ కమిటీలు**
**రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లు తగ్గకుండా గెలుచుకోవాలి**
**పార్లమెంట్ ఎన్నికలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష**

**హైదరాబాద్, జనవరి 9 (అక్షరం న్యూస్):**
లోక్‌సభ ఎన్నికల లోపే సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే ఇందిరమ్మ కమిటీలను నియమించి, వారి ద్వారా క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందేలా చూడాలని స్పష్టంచేశారు. తద్వారా పార్లమెంట్ ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు సాధించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం ఆయన పార్లమెంట్ ఎన్నికలపై ఎంసీహెచ్చార్డీలో సమీక్ష నిర్వహించారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నల్లగొండ, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల పార్లమెంట్ స్థానాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు, ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులతో సీఎం చర్చించారు. కనీసం 12 ఎంపీ స్థానాలకు తగ్గకుం డా గెలిపించుకోవ డం లక్ష్యంగా పెట్టుకోవాలని దిశానిర్దే శం చేశారు. సోమవారం ఐదు ఉమ్మ డి జిల్లాల పరిధిలో ని పార్లమెంట్ నియోజకవర్గాలపై సమీక్ష జరిపిన సీఎం, రెండోరోజు మిగతా ఐదు జిల్లాల పరిధిలోని



మిగతా 2 లో..

# ఆ వివరాలు చెప్పొద్దు..

**తెలంగాణ ప్రజలకు కేటీఆర్ విజ్ఞప్తి..**



మిగతా 2 లో..

**హైదరాబాద్, జనవరి 9 (అక్షరం న్యూస్):**
ప్రజాపాలన దరఖాస్తులు రోడ్లపై కనిపించడం, అనామక వ్యక్తుల వద్ద కుప్పలు కుప్పలుగా అప్లికేషన్ ఫామ్స్ కనిపించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ప్రజలకు పలు సూచనలు చేస్తూనే.. ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాళేశ్వరంపై విజిలెన్స్ విచారణ

ఆదేశించిన రేవంత్ సర్కారు..
ఆ వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో దాడులు
పది నీటిపారుదల శాఖ ఆఫీసుల్లో తనిఖీలు..
డిజైన్లు, అంచనా వ్యయాలు సహా ఫైళ్ల స్వాధీనం
మేడిగడ్డపై విచారణకు సిటింగ్ జడ్జిని నియమించండి
హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ..
న్యాయవిచారణపై క్యాబినెట్ తీర్మానమూ చేశాం: ఉత్తమ్
కాళేశ్వరం ప్రాజెక్టుపై నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



• 2లో

# ఐటీ బలోపేతానికి వ్యూహాత్మక అడుగులు

**త్వరలో గ్లోబల్ ఏఐ సదస్సు**
**మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 9 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో ఐటీ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్‌బాబు తెలిపారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసినట్టు వెల్లడించారు. హైదరాబాద్‌ను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయంగా త్వరలో గ్లోబల్ ఏఐ సదస్సును నిర్వహించాలని యోచిస్తున్నామని, ప్రపంచంలోని అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులను ఈ సదస్సుకు ఆహ్వానించనున్నామని చెప్పారు. మంగళవారం ఆయన హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో ఐటీ రంగ ప్రముఖులు, ఐటీ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలకు సంబంధించిన పెట్టుబడులు, పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ), నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, విధాన సంస్కరణలు, స్టార్టప్ ఎకోసిస్టంను మెరుగుపర్చడం,



సైబర్ సెక్యూరిటీ చర్యలు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఇనీషియేటివ్స్, గ్లోబల్ సహకారాలు, గ్రీన్ టెక్నాలజీలపై

మిగతా 2 లో..

# సౌర విద్యుత్తు ఉత్పత్తి పెరగాలి

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, జనవరి 9 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో సౌర విద్యుత్తు ఉత్పత్తిని పెంచడానికి గృహ వినియోగదారులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. విద్యుత్తు కొరత రాకుండా సౌర విద్యుత్తును పెద్ద మొత్తంలో వినియోగంలోకి తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. మంగళవారం సచివాలయంలో పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీఎస్ రెడ్కో) ఆధ్వర్యంలో అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ, కమర్షియల్ ఆఫీసు భవనాలపై సౌర విద్యుత్తు వ్యవస్థలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సౌర విద్యుత్తు



ఉత్పత్తి వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేవారికి రాయితీలు కల్పించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో సౌర విద్యుత్తు ఉత్పత్తిని పెంచేందుకు గృహ వినియోగదారులకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని వెల్లడించారు.




• 2లో

# సంక్రాంతికి ఊరికెళ్తున్నారా?

**తెలంగాణ పోలీసుశాఖ హెచ్చరిక**

## వ్యాపార అవకాశాలను ఒడిసిపట్టండి

కోకాకోలా మొబైల్ టాయిలెట్స్
ప్రముఖ శీతల పానియాల తయారీ సంస్థ హిందుస్థాన్ కోకాకోలా బెవరేజస్ (హెచ్‌సీసీబీ) తెలంగాణ పారిశ్రామికాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ముందుకొచ్చింది. మంగళవారం కంపెనీకి చెందిన ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి కొండా సురేఖతో భేటీ అయింది. ఈ సందర్భంగా నీరు, ఘన వ్యర్థాల నిర్వహణలో సామర్థ్యం పెంపు, వ్యర్థ జలాల పునర్వినియోగం, యు వతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని, ఉద్యోగ అవకాశా ల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తామని కం పెనీ ప్రతినిధులు మంత్రికి తెలిపారు. ఉమ్మ డి వరంగల్ జిల్లాలోని మారుమూల గ్రామా ల్లో తాగునీటి ట్యాంకులు, పాఠశాలల్లో మొబైల్ టాయిలెట్లు, అంగన్‌వాడీ భవనాలు నిర్మింస్తామని చెప్పారు. వ్యర్థాల నిర్వహణపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమా రు రూ.3 వేల కోట్ల పెట్టుబడులు పెట్టామని, సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో గ్రీన్‌ఫీల్డ్ బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణంలో ఉన్నదని వెల్లడించారు. రాష్ట్రంలో పెట్టుబడులతోపాటు సామాజిక అభివృద్ధిలో తమ కంపెనీ భాగస్వామ్యమవుతుందని, అందుకు తగిన విధంగా ప్రాజెక్టులను విస్తరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీసీబీ పబ్లిక్ అఫైర్స్ చీఫ్ హిమాన్షు, క్లస్టర్ హెడ్ ముకుంద్ త్రివేదీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌తో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ భేటీ
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మర్యాద పూర్వకంగా కలిసింది. మంగళవారం సీఎం నివాసంలో వివేక్ కే టంకా నేతృత్వంలోని కమిటీ సభ్యులు వందన చవాన్, కనకమేడల రవీంద్ర కుమార్, దర్శనసింగ్, విల్సన్, వీణాదేవి, జస్బీర్‌సింగ్ గిల్, రఘురామ కృష్ణరాజు సహా ఇతర కమిటీ సభ్యులు కలిశారు.

## కాళేశ్వరంపై విజిలెన్స్
# విచారణ

**హైదరాబాద్, జనవరి 9 (అక్షరం న్యూస్):**
: మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంబీ కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని అక్రమాలపై ప్రభుత్వం మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు ఆదేశించింది. ఆ వెంటనే, హైదరాబాద్ నుంచి మేడిగడ్డ వరకూ ఉన్న పది నీటిపారుదల శాఖ కార్యాలయాల్లో విజిలెన్స్ అధికారులు ఏకకాలంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం జలసౌధను అధీనంలోకి తీసుకున్న ఆ విభాగం అధికారులు.. ఈఎన్‌సీ సి.మురళీధర్ నేతృత్వంలోని ప్రాజెక్టు అండ్ మానిటరింగ్ (పీ అండ్ ఎం) విభాగంలో తనిఖీలు చేశారు. కాళేశ్వరం లింక్–1లో మేడిగడ్డ బ్యారేజీతోపాటు కన్నెపల్లి పంప్‌హౌసలో రెండు టీఎంసీలు, మూడో టీఎంసీకి చెందిన పనులు, పంప్‌హౌసల ఫైళ్లు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంప్ హౌస్‌లకు చెందిన ఫైళ్లను స్వాధీనం చేసుకొని, ఆయా పత్రాలను జిరాక్స్ తీసుకున్నారు. లింక్–1లో నాలుగు ప్యాకేజీలుగా చేపట్టిన పనులకు సంబంధించిన ఫైళ్లను తీసుకున్నారు. తనిఖీల సందర్భంగా కార్యాలయంలోనికి బయటి వ్యక్తులను అనుమతించలేదు. ఉద్యోగుల రాకపోకలపై కూడా ఆంక్షలు విధించారు.

తొలి అంతస్తులోని కాళేశ్వరం కార్పొరేషన్, గజ్వేల్ ఈఎన్‌సీ బి.హరిరాం, రెండో అంతస్తులో పీ అండ్ ఎం, హైడ్రాలజీ విభాగంబీ ఐదో అంతస్తులో రామగుండం ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు కార్యాలయంబీ ఆరో అంతస్తులో సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో)లో విజిలెన్స్ తనిఖీలు కొనసాగాయి. ఆయా విభాగాల్లో డిజైన్ల వివరాలుబీ అంచనా వ్యయాలు, సవరించిన అంచనాలు సహా సంబంధిత ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటి జిరాక్సులను తీసుకున్నారు. అలాగే, పెద్దపల్లి జిల్లా రామగుండంలోని నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ కార్యాలయం, ఎస్‌ఈ కార్యాలయం, క్వాలిటీ కంట్రోల్ కార్యాలయాలను విజిలెన్స్ అదనపు ఎస్పీ పి బాలకోటయ్య నేతృత్వంలోని బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ప్రాజెక్టు పనులు ప్రారంభమైన 2016 నుంచి పూర్తయ్యే నాటికి గల రికార్డులు, పత్రాలు, ఫైళ్లను అధికారులు సీజ్ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయాల పరిధిలో ఏఈ నుంచి సీఈ స్థాయి వరకు ఎంతమంది అధికారులు పని చేశారు? ఎవరైనా సస్పెన్షన్‌కు గురయ్యారా? ఏసీబీకి పట్టుబడ్డారా? తదితర వివరాలు కూడా సేకరించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీ కాలనీలోని ఈఎససీ కాళేశ్వరం క్యాంప్ కార్యాలయం, ఎస్‌ఈ కార్యాలయంలోనూ తనిఖీలు జరిగాయి. రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ ఎస్పీ రమణారెడ్డి వెల్లడించారు. భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ నీటిపారుదల శాఖ కార్యాలయం నుంచి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

మేడిగడ్డపై న్యాయవిచారణకు లేఖ
మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ లోపాలపై జ్యుడీషియల్ విచారణ కోసం సిట్టింగ్ జడ్జిని నియమించాలని తెలంగాణ హైకోర్టును రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ మేరకు హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధేకు ఓ లేఖ రాశామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం ప్రకటించారు. మేడిగడ్డ బ్యారేజీ అంశంలో జ్యుడీషియల్ విచారణ జరిపించాలని మంత్రివర్గంలో ఇప్పటికే తీర్మానం కూడా చేశామని వెల్లడించారు. కాగా విచారణకు ఆదేశించిన నేపథ్యంలో ఆధారాలు తారుమారు చేస్తారనే ఉద్దేశంతో విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు ఉత్తమ్ వెల్లడించారు. ఈ క్రమంలోనే అధికారులు సోదాలు చేపట్టి కీలక ఫైళ్లు స్వాధీనం చేసుకోవడం గమనార్హం. కాగా ఈ విజిలెన్స్ విచారణపై సంబంధిత అధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం సమీక్షించారు. ఇక, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై బుధవారం సమీక్ష నిర్వహించనున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించనున్నారు. మేడిగడ్డపై జ్యుడీషియల్ విచారణకు సిట్టింగ్ జడ్జిని నియమించాలని ప్రభుత్వం హైకోర్టుకు లేఖ రాసిన నేపథ్యంలో ఈ సమీక్ష ప్రాధాన్యం సంతరించుకుంది.

## పులులపై
# విష ప్రయోగం?

అటవీ అధికారుల ప్రకటనలపై అయోమయం
అటవీశాఖ అధికారుల ప్రకటనలపై అయోమయం నెలకొంది. ఎస్16 అనే ఆడ పులి మరణించిన సమయంలో అటవీ అధికారులు పూర్తిస్థాయి విచారణ జరపకుండానే రెండు పులుల మధ్య టెరిటోరియల్ ఫైట్ జరిగిందని, ఆ ఫైట్‌లో ఆడపులి మరణించిందని ఎందుకు ప్రకటించాల్సి వచ్చిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అటవీశాఖ గత కొద్ది రోజులుగా 'యాంటీ పోచింగ్ డ్రైవ్' చేపడుతున్నది. ఈ సమయంలోనే రెండు పులులు మృతిచెందడం గమనార్హం. టైగర్ కారిడార్‌లో కెమెరాలతో పకడ్బందీగా ట్రాకింగ్ ఏర్పాట్లు ఉన్నా రెండు పులులు మృతి చెందిన ఘటనలు కెమెరాల్లో రికార్డు కాకపోవడం, ఈ ఘటనల పట్ల వాస్తవాలు తెలుసుకోకుండానే హడావుడి ప్రకటనలు చేయడంపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

విషప్రయోగంతోనే పెద్దపులి మృతి

అటవీశాఖ అధికారుల ప్రాథమిక నిర్ధారణ
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం దరిగాం అటవీ ప్రాంతంలో మగ పులి విషప్రయోగంతోనే మృతి చెందినట్టు ప్రాథమికంగా నిర్ధారించామని పీసీసీఎఫ్ డోబ్రియాల్, అడిషనల్ పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) పర్గెయిన్, సీసీఎఫ్ శాంతారాం తెలిపారు. సోమవారం గుర్తించిన మరో పులి కళేబరాన్ని మంగళవారం పరిశీలించారు. ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఆనంతరం వివరాలు వెల్లడించారు. మూడురోజుల క్రితం మృతి చెందిన రెండేండ్లలోపు పులి మాత్రం ఆవాసం కోసం జరిగిన ఘర్షణలోనే మృతి చెందినట్టు నిర్ధారించారు. తాజాగా గుర్తించిన పులి ఎస్–9 అని, దీని వయస్సు ఐదేండ్లు ఉంటుందని తెలిపారు.

మృతి చెందిన పులి మెడలో ఇనుప తీగ ఉచ్చు ఉన్నదని, కానీ విషప్రయోగంతోనే అది మృతి చెందినట్టు ప్రాథమిక విచారణలో తేలిందని చెప్పారు. చనిపోయిన పశువు ద్వారా ఈ విషప్రయోగం చేసి ఉంటారని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. చనిపోయిన పులి, విషాన్ని చల్లిన పశువు కళేబరం శాంపిళ్లను సేకరించి, హైదరాబాద్‌లో ఫోరెన్సిక్ ల్యాబ్‌లకు పంపినట్టు వివరించారు. విషప్రయోగానికి పాల్పడిన నిందితులను పట్టుకునేందుకు అటవీ సిబ్బందితో ముమ్మరంగా గాలిస్తున్నట్టు పీసీసీఎఫ్ డోబ్రియల్ తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైనదని చెప్పారు.

పాల్పడినట్టు పేర్కొన్న అటవీశాఖ అధికారులు.. ఆ పశువు మాంసం తిన్న ఎస్–16 అనే అడ పులి వారం తరువాత మరణించింది. అదే స్థలంలో ఎస్–9 కారకస్ అనే మగపులి మృత్యువాత పడటం తీవ్ర చర్చనీయాంశమైంది.

పులులు మృతి చెందిన ప్రాంతానికి కూతవేటు దూరంలోనే అటవీశాఖ అధికారులు పశు కళేబరాన్ని గుర్తించారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించేందుకు మంగళవారం నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టీసీఏ) సిబ్బంది రంగంలోకి దిగారు. టెరిటోరియల్ ఫైట్ జరిగినట్టు ఎలాంటి ఆనవాళ్లు కనిపించకపోవడంతో పులుల మృతిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పులి దాడిలో పశు వు మృతి చెందడంతో విషప్రయోగం జరిగిందా అన్న అనుమానాలూ వ్యక్తం అవుతున్నాయి. పులుల మృతిపై రాష్ట్ర అటవీశాఖ అధికారుల వైఖరిపై అనుమానాలకు తావిస్తున్నది.
పులి తలకు గాయాలు, విరిగిన కాళ్లు
ఎన్‌టీసీఏ అధికారుల దర్యాప్తులో పులుల తలలకు బలమైన గాయలు ఉన్నట్టు గుర్తించారు. పైగా కాళు విరగడంతో పశువుకు, పులికి మధ్య జరిగిన ఆధిపత్య పోరా, ఎవరైనా కావాలని కొట్టి చంపారా అని అనుమానిస్తున్నారు. ఎలాంటి వీడియో ట్రాక్ కెమెరాల్లో రికార్డ్ కాకపోవడం గమనార్హం. మొదటి పులి మరణించిన 300 మీటర్ల దూరంలోని కుమ్రంభీం కాలువలో పడి ఎస్–9 కారకస్ అనే మగ పులి చనిపోయింది. మగ పులికి పోస్ట్‌మార్టం నిర్వహించేందుకు పశువైద్యులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇదే సమయంలో కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ శాంతారాంతోపాటు కుమ్రంభీం జిల్లా డీఎఫ్‌వో నీరజ్ బృందం ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని గమనించారు. దీనిపై కేంద్ర బలగాలు క్షుణ్ణంగా దర్యాప్తు జరుపుతున్నాయి. రెండు పులుల మృతిపై మిస్టరీ వీడాల్సి ఉంది.

# ధరణిపై అధ్యయన కమిటీ

**హైదరాబాద్, జనవరి 9 (అక్షరం న్యూస్):**
ధరణి పోర్టల్‌పై అధ్యయనానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. కాంగ్రెస్ అనుబంధ కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, అడ్వకేట్ సునీ ల్, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బీ మధుసూదన్ ఈ కమిటీలో ఉన్నారు. దీనికి సీసీఎల్‌ఏ సభ్య కార్యదర్శిగా వ్యవహరించనున్నారు.

ఈ మేరకు రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. పోర్టల్‌కు సంబంధించిన సమస్యల అధ్యయనం, పరిష్కారం కోసం కమిటీని నియమిస్తున్నట్టు తెలిపారు. రెవెన్యూ శాఖ అధికారులు, కలెక్టర్లు ఈ కమిటీకి సహకరించాలని సూచించారు.

## ఎన్నికలలోపే సంక్షేమ పథకాలు

ఎంపీ స్థానాలపై చర్చించారు.
పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ విజయవకాశాలపై ఆరా తీశారు. ప్రతి అసెం బ్లీ నియోజకవర్గానికి అభివృద్ధి పనుల కోసం రూ.10 కోట్లు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కేటాయిస్తున్నామని చెప్పారు. ఇన్‌చార్జి మంత్రులతో సమన్వయం చేసుకుంటూ పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలకు సూచించారు.

బదిలీల్లో పైరవీలకు తావు లేదు
అధికారులు, పోలీసుల బదిలీల్లో ఎమ్మెల్యేలు, నాయకులు జోక్యం చేసుకోవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. బదిలీల్లో పైరవీలకు తావు లేదని పేర్కొన్నారు.

# ఆ వివరాలు చెప్పొద్దు..

కేటీఆర్ ఏమన్నారంటే..
ప్రజాపాలన అప్లికేషన్‌లను ప్రైవేట్ వ్యక్తులు నిర్లక్ష్యంగా హ్యాండిల్ చేస్తున్న అనేక సంఘటనలను, వీడియోలను నేను చూస్తున్నాను. అనేక మంది నుంచి కూడా నాకు సమాచారం అందుతోంది. ఈ దరఖాస్తుల్లో కోట్లాది మంది తెలంగాణ పౌరులు తమకు సంబంధించిన వ్యక్తిగత, ఆర్థిక పరమైన సమస్త సమాచారాన్ని పేర్కొనడం జరిగింది. ఈ రహస్య డేటా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణ ప్రజలు ఎవరూ మీకు పింఛను, ఇల్లు లేదా.. 6 గ్యారెంటీలల్లో దేనినైనా ఇస్తామని కాల్ చేస్తే OTP గానీ, బ్యాంక్ వివరాలను షేర్ చేయవద్దు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాటలు విని అనవసరంగా డబ్బులు పోగొట్టుకోకండి. సైబర్ నేరగాళ్ల బారిన పడకండి' అని కేటీఆర్ సూచించారు.

ఓటీపీ అని కాల్ చేస్తే చెప్పకండి..

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం "అభయహస్తం" పేరిట దరఖాస్తులను స్వీకరించింది. అయితే కొంతమంది సైబర్ నేరగాళ్లు లబ్ధిదారులను మోసం చేస్తున్నారు. 'ప్రజాపాలన ఫాంలను వెరిఫై చేస్తున్నామని.. మీ ఫోన్‌కి ఒక ఓటీపీ వస్తుందని దానిని చెబితే మీ దరఖాస్తు పూర్తవుతుంది' అని అధికారుల పేరిట సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరస్తులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే.

## ఐటీ బలోపేతానికి
# వ్యూహాత్మక అడుగులు

ప్రచారం, బ్రాండ్ బిల్డింగ్–మార్కెటింగ్ తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించనున్నట్టు వివరించారు.
త్వరలో డిగ్రీ చివరి ఏడాదిని ఆర్‌అండ్‌డీ సంవత్సరంగా పరిగణించబడుతుందని, సాంకేతికరంగంలో వస్తున్న మార్పులు, నైపుణ్యాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. గ్రాడ్యుయేట్లను ఉద్యోగార్థులుగానే కాకుండా ఉద్యోగాల సృష్టికర్తలుగా తీర్చిదిద్దేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆవిష్కరణలను సులభతరం చేసేందుకు సంబంధిత ఎకోసిస్టంను మరింత బలోపేతం చేయాలని, ఇంక్యుబేటర్లను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని ఐటీ రంగ ప్రముఖులకు విజ్ఞప్తి చేశారు.
ఐటీ రంగ ప్రముఖులు రఘు బొడ్డుపల్లి (ఇన్ఫోసిస్), అరిజిత్ సర్కార్ (గూగుల్), మురళీ బుక్కపట్నం (టీఐఈ), బీవీఆర్ మోహన్‌రెడ్డి(సైయెంట్), రాజన్న వీ (టీసీఎస్), శ్రీధర్ ముప్పిడి (పర్పుల్ టాక్), ప్రశాంత్ నందూరి (హైసియా), ప్రభుత్వ సీఆర్వో అమర్నాథ్‌రెడ్డి ఆత్మకూరి తదితరులతోపాటు నాస్కామ్, ఎస్‌టీపీఐ, టీవీఏజీఏ తదితర సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాల పై పోలీస్ ఎక్సైజ్ అధికారులు దాడులు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జనవరి 9 అక్షరం న్యూస్ : మండలంలోని పెగడపల్లి, తారుపల్లి, పందిళ్ళ గ్రామంలో గుడుంబా స్థావరాల పై మంగళవారం రోజున ఎక్సైజ్ సుల్తానాబాద్ సిఐ ఆనందరావు ఆధ్వర్యంలో గుడుంబా స్థావారాల పై దాడులు నిర్వహించారు. పేగడపల్లి గ్రామానికి చెందిన సంపంగి మల్లయ్య, దున్నపోతుల కనకమ్మ అను ఇద్దరిని అరెస్ట్ పై కెసు నమోదు అరెస్టు చేసినట్లు, అలాగే వారి వద్ద స్థావరల పై దాడి చేసి 350 లీటర్ల బెల్లం పానుకం పారబోసి,13 లీటర్ల గుడుంబా సారను స్వాధీనం చేసుకునట్లు వారు తెలిపారు. వారి వెంట ఎక్సైజ్ అధికారులు స్టేట్ టాస్క్ ఫోర్స్ సీఐ రాంరెడ్డి,కరీంనగర్ సీఐ విజయ్ కుమార్,పెద్దపల్లి డి టి ఎఫ్ సీఐ రాథోడ్,ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శిరీష సాయిబాబా,వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరికెళ్తున్నారా?

**హైదరాబాద్, జనవరి 9 (అక్షరం న్యూస్):**
సంక్రాంతికి సొంతూరికి వెళ్లేముందు ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తున్నారా? ఎప్పటిలాగే డోర్‌మ్యాట్ కింద, చెప్పుల స్టాండ్స్‌లో తాళాలు వదిలి వెళ్తున్నారా? తస్మాత్ జాగ్రత్త అంటున్నది తెలంగాణ పోలీసు శాఖ. సంక్రాంతికి నగరాలను వదిలి ఇంటిల్లిపాది సొంతూళ్లకు వెళ్లి మూడ్రోజుల పాటు పండుగ చేసుకుంటే.. మీకు తెలియకుండా ఇచ్చే సమాచారంతో దొంగలు కూడా మీ ఇంట్లో దొంగతనం చేసి పండుగ చేసుకుంటారని పోలీసులు హెచ్చరిస్తున్నారు. సంక్రాంతి సొంతూళ్లకు వెళ్లేవారు తప్పనిసరిగా పాటించాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. ఆ సూచనలు పాటిస్తూ.. 'పండగకు మీరు సంతోషంగా ఇండ్లకు వెళ్లండి.. అవసరమైతే మీ ఇంటికి మేము గస్తీ కాస్తాం' అంటూ భరోసా ఇస్తున్నారు.

కర్టెన్స్‌తో కవర్ చేయండి
మెయిన్ డోర్‌కు తాళం వేస్తే.. అది కనిపించడకుండా కర్టెన్స్‌తో కవర్ చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. బయటకు వెళ్లేప్పుడు ఇంటి లోపల, బయట లైట్లు వేస్తే మంచిదని అంటున్నారు. ఇంటి దగ్గర నమ్మకమైన ఇరుగుపొరుగువాళ్లకు ఇంటిని గమనించాలని చెప్పండి. ఇంటికి వచ్చే, వెళ్లే దారుల్లో, ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చుకొని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోవాలని సలహా ఇస్తున్నారు. అల్మరా, కప్ బోర్డ్సుకు సంబంధించిన తాళాలు చెప్పుల స్టాండ్, పరుపులు, దిండ్ల కింద, అల్మరాపైన, డ్రెస్సింగ్ టేబుల్‌లో, కప్‌బోర్డ్స్‌లో ఉంచకుండా మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచటం ఉత్తమమని చెప్తున్నారు. బంగారు ఆభరణాలు వేసుకొని ఫంక్షన్లకు, గుడికి వెళ్లేప్పుడు తగు జాగ్రతలు తీసుకోవాలని, బయటికి వెళ్తున్న విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరిస్తున్నారు. ఎవరిపైనైనా అనుమానం వస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని సూచిస్తున్నారు.

పోలీసుశాఖ సూచనలు

ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి.
సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్‌ను ఏర్పాటు చేసుకోండి.
మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం అమర్చుకోవడం మరీ మంచిది.
తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వండి.
మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. తప్పనిసరిగా డయల్ 100కు కాల్ చేయండి.
మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పారు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్‌తో లాక్ వెయ్యడం మంచిది.
నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్‌మెన్/ సెక్యూరిటీ గార్డ్/సర్వెంట్‌గా నియమించుకోవాలి.
మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ ఉండాలి.
ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.

## హామీలపై ప్రశ్నిస్తే ఉలుకెందుకు?

**హైదరాబాద్, జనవరి 9 (అక్షరం న్యూస్):**
పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించటం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ కంటే ఎక్కువసార్లు తెలంగాణ గురించి లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రశ్నించామని చెప్పారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది.

ఆ తర్వాత బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ విప్ రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, బానోత్ మదన్‌లాల్, కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని అమలుకు సాధ్యంకాని హామీలిచ్చిందని, ఇప్పుడు వాటిని ఎలా అమలు చేయాలో తెలియక తల పట్టుకుంటున్నదని విమర్శించారు. ఎన్నికల ముందు పింఛన్ తీసుకోవద్దని, డిసెంబర్ తర్వాత రూ.4000 వేలు ఇస్తామని, రైతుబంధు రూ.15 వేలు వేస్తామని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించారని.. ఇప్పుడు గుర్తుచేస్తే ఉలిక్కి పడుతున్నారని మండిపడ్డారు.

ప్రజలకు లోటు కనిపిస్తున్నది: వద్దిరాజు
నెలరోజుల్లోనే తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ లేనిలోటు స్పష్టంగా కనిపిస్తున్నదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. కేసీఆర్ సీఎం పదవిలో లేకపోవడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని చెప్పారు. అందుకే.. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్‌కే ఓటెయ్యాలని ప్రజలు నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు 420 హామీలిచ్చి.. అడిగితే ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు.

పార్లమెంట్‌లో తెలంగాణ సమస్యలను బలంగా వినిపించడం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నామా నాగేశ్వరరావు తెలంగాణ బలాన్ని, గళాన్ని వినిపించిన వ్యక్తి అని, అందుకే మళ్లీ ఆయన్నే ఖమ్మం ఎంపీగా నిలబెట్టాలని పార్టీ అధ్యక్షుడిని కోరామని తెలిపారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఎమ్మెల్యే స్థానంలో పార్టీ గెలిచిందని, లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం మంచి మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీని గెలిపించారని గుర్తుచేశారు. ఈసారి కూడా ఇదే జరగబోతున్నదని చెప్పారు.

ప్రజాపాలన రోడ్డుపాలు: కాంతారావు
హైదరాబాద్ నడిరోడ్డుపై ప్రజాపాలన దరఖాస్తులు దర్శనమిచ్చాయని, కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇంతకంటే నిదర్శనం ఇంకేం ఉంటుందని మాజీ విప్ రేగా కాంతారావు మండిపడ్డారు. కాం గ్రెస్ నెలరోజుల పాలనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. డిసెంబర్ 9న అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు.

హామీలపై కాలయాపనతో సరిపుచ్చాలని ప్రభుత్వం చూస్తున్నదని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆరోపించారు. ఆరు గ్యారెంటీలపై ప్రభుత్వ తీరు, మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు కాలయాపనలో భాగమేనని విమర్శించారు. నెలరోజుల్లోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనించారని తెలిపారు.

## అంతర్జాతీయ సైన్స్ ఉత్సవాలకు ఎంపికైన సైండ్ల వెనీలా

**రామగిరి, (పెద్దపెల్లి జిల్లా) జనవరి 09 అక్షరం న్యూస్:**
ఈ నెల 16 నుంచి 20 వరకు హర్యాణా రాష్ట్రం లోని ఫరీదా బాధ్ లో జరగనున్న అంతర్జాతీయ సైన్స్ ఉత్సవాలకు మండలంలోని కల్వ చర్ల గ్రామానికి చెందిన సైండ్ల వెనీలా ఎంపికైంది. హైదరాబాద్ సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న వెనీలా హర్యానాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సైన్స్ ఉత్సవాల్లో ఫ్రెండ్స్ లిటరేచర్ పై ప్రసంగించనుంది. వవెనీలా అంతర్జాతీయ సైన్స్ ఉత్సవాలకు ఎంపిక కావడం పట్ల ఆమె తండ్రి సైండ్ల తిరుపతి ఆనందం వ్యక్తం చేశారు.



# సమక్క - సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**
**-ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జాతర నిర్వహణ**
**-జాతర నిర్వహణ కోసం చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి- 09 అక్షరం న్యూస్**



జిల్లాలో నిర్వహించే సమక్క-సారలమ్మల జాతరకు ప్రణాళికాబద్ధంగా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సింగరేణి కాలరీస్, ఎన్టిపిసి, రామగుండం మున్సిపాలిటి, రెవెన్యూ, సమక్క-సారలమ్మ బోర్డ్ మెంబర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతర జిల్లాలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. జాతర నిర్వహించే ప్రదేశాన్ని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా కార్యాచరణ వివిధ డిపార్ట్మెంట్ల వారీగా తయారు చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అదనపు పారిశుధ్య వర్కర్లను నియమించాలని అదనపు కలెక్టర్ సూచించారు.జాతర నిర్వహణకు సంబంధించి అవసరమైన నిధుల ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని, జిల్లాలో ఉన్న సింగరేణి, ఎన్టీపీసీ వారిచే నిధులు అలాట్ చేసే విధంగా సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.జాతర నిర్వహణకు సంబంధించి క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మరో సమావేశం నిర్వహించాలని, జాతర సమయంలో తప్పనిసరిగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించే యంత్రాంగం తయారు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి జిల్లాలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి శ్రీ సమక్క %--% సారలమ్మల జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఫిబ్రవరి 21 నుంచి ఫిబ్రవరి 24 వరకు మూడు ప్రాంతాలలో జాతర నిర్వహించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని, అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. జాతరకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాతర గ్రౌండ్ శుభ్రం చేయుట, జాతర గ్రౌండ్ లెవల్ చేయుట, నాగరాజు రొడ్డు నిర్మాణం, ఐరన్ బారికేడ్లు, హుండిల తయారి, జాతర గ్రౌండ్ లో విద్యుత్ సరఫరా అలంకరణ, మట్టితో ముంపు ప్రదేశం మొత్తం చదును చేయడం వంటి ఏర్పాట్లను సింగరేణి కాలరీస్ సిద్ధం చేయాలని తెలిపారు.సమక్క-సారలమ్మల గద్దెలు మరమత్తు చేయటం, నిర్మించటం, ప్రహారి గోడకు రంగులు వేయటం, మొక్కుబడి, ఒడి బియ్యం భక్తులు వేయుటకు డ్రమ్ముల ఏర్పాటు ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చూసుకోవాలని తెలిపారు. జాతర సందర్భంగా సింగరేణిలో రామగుండం నగరపాలక సంస్థ జాతర జరిగే చోట పారిశుద్యం పాటించడం, గ్రౌండ్ శుభ్రపర్చాలని, త్రాగునీరు ఏర్పాట్లు, తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని, ప్రతిరోజు చెత్తను శుభ్రపర్చుట, జాతర రోడ్డు నుండి గోదావరి నీరు ఉన్న ప్రాంతం వరకు తాత్కలిక రోడ్డు నిర్మించాలని, స్నానాలు ఆచరించడానికి షవర్స్ ఏర్పాటు చేయాలని, స్త్రీలు దుస్తులు మార్చుకోవ డానికి గదులు ఏర్పాటు, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని, విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్ట డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని,అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ పోలీసు శాఖ వారిని ఆదేశించారు.పుణ్యస్నానాలు చేసే వద్ద గజఈతగాల్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు, నిర్వహణ వంటి పనులు దేవాదాయ శాఖ వారు నిర్వహించాలని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలోని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతర నిర్వహణ అంశంలో ప్రతి ఒక్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో రామగుండం కార్పొరేషన్ మేయర్ అనిల్ కుమార్, ఏసిపి తులా శ్రీనివాస్ రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఏ. చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ , గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం, తహాసిల్దారులు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**-.అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**
**-మాదక ద్రవ్యాల వల్ల కలుగు నష్టాలపై అవగాహన కల్పించాలి**
**-గంజాయి సాగు, రవాణా జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలి**
**-మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి- 09 అక్షరం న్యూస్**



జిల్లాలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేయాలని, అదే సమయంలో సమాంతరంగా మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు.అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అత్యంత కఠినంగా మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడుఅలవాట్ల కు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయా లని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లి దండ్రులు, కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ విస్తరణ అధికారులతో తనిఖీ చేయించాలని, మారు మూల గ్రామాలు , బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గంజాయి మొక్కలు కనిపిస్తే పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.అటవీ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులు డ్రగ్స్ ఎలా వాడుతున్నారో గమనించాలని, ప్రతి ఆసుపత్రి డ్రగ్ స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. జిల్లాలోకి మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా కాకుండా చెక్ పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అవసరమైన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను పోలీస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం, జువైనల్ యాక్ట్ గురించి అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఏసిపి తులా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ,లి మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. భవిష్యత్తులో అతిపెద్ద సవాలు మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు ఉంటాయని, వీటిని నియంత్రించేందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆయన పేర్కొన్నారు. నేటి యువతపై తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, తప్పుడు దారులలో వెళ్లకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ కార్తీక్ భరద్వాజ్, ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, వ్యవసాయ, విద్యా శాఖకు చెందిన అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకులాల్లో బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

**మార్చి 3వ తేదీన బీసీ గురుకులంలో బ్యాక్ లాగ్ సీట్ల కొరకు ప్రవేశ పరీక్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -09 అక్షరం న్యూస్**

ఫిబ్రవరి 15 లోపు బిసి గురుకులాల్లో బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం. గౌతమ్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 30 మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బి సి సంక్షేమ గురుకుల పాఠశాలలు (15 బాలల, 15 బాలికల) ఉన్నాయని, 6,7,8 వ తరగతి (ఇంగ్లిష్ మీడయం) లో ఖాళీ గా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి మార్చి 3న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఉమ్మడి జిల్లాలో ఖాళీలను బట్టి ప్రవేశ పరీక్ష లో రిజర్వేషన్, మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారని, ఆసక్తి, అర్హతలు గల బిసి, ఎస్సీ, ఎస్టీ, ఇ.బి.సి. విద్యార్థులు ఫిబ్రవరి 15 లోగా ఆన్ లైన్ లో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి, పూర్తి వివరాలతో కూడిన సమాచార పత్రం కొరకు www.mjptbcwreis.telangana.gov.in లేదా www.mjptbcwreis.cgg.gov.in వెబ్ సైట్ లలో సంప్రదించాలని ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం. గౌతమ్ కుమార్ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కార్మికులకు దుప్పట్ల పంపిణీ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 09 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం సెంటనరీ కాలనీలో మంగళవారం భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి తన సొంత ఖర్చులతో వలస కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ..... తమ ప్రాంతాలలో ఉపాధి లేక పొట్టకూటికోసం వలస వచ్చిన కార్మికులు చిన్నచిన్న కుటీరాలు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని, వీరికి తగు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు, వీరిని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు. వీరికి తాగునీరు, కరెంట్, మరుగుదొడ్ల, సౌకర్యం కల్పించారన్నారు. నిర్మాణ కార్మికులందరూ లేబర్ ఇన్సూరెన్స్ కార్డు తీసుకోవాలన్నారు. కార్డు ద్వారా కలిగే ప్రయోజనాలను కార్మికులకు వివరించారు ఈ కార్యక్రమంలో నాయకులు బైరి శంకర్, వెంగళ రాములు, లక్ష్మయ్య, పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి



**వరంగల్ జిల్లా/.నర్సంపేట జనవరి 9 అక్షరంన్యూస్/**
నియోజకవర్గం లోని 219 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులకు గాను రెండు 2 కోట్ల 19 లక్షల 25 వేల 404 రూపాయలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరెడ్డికాంగ్రెస్ ప్రభుత్వంలో జనవరి 9 తర్వాత పెళ్లి చేసుకున్న ప్రతి అర్హులైన కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కానుకగా 1లక్ష116 రూపాయలతో పాటుతులం బంగారం ఇవ్వబోతున్నామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో పెళ్లి చేసుకున్న హిందువులకు ముస్లింలకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను లక్ష 116 రూపాయల చెక్కులను నర్సంపేట పట్టణంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ పెళ్లి చేసుకున్న ప్రతి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అందచేస్తామని జనవరి 2024 లో పెళ్లి చేసుకున్న ప్రతి కుటుంబానికి వారి తల్లిదండ్రులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం అందజేయన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి తహసిల్దార్లు నర్సంపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిఎం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 09 అక్షరం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మంగళవారం ఆర్.జి.-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత ఓ.సి.పి-2 ఉపరితల గని విస్తరణ ప్రాజెక్ట్ కు సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా అక్కేపల్లి గ్రామంలో భూ సేకరణ పనులు మరియు బిట్టుపల్లి ఆర్ అండ్ ఆర్ కేంద్రం సంబంధించిన వివరాలు మంత్రి కి తెలియజేసారు. కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి లక్ష్మీ నారాయణ, ఏరియా ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రత్నాపూర్‌లో సమ్మక్క- సారక్కల గద్దేల నిర్మాణం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 09 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సింగరవేని.రవి యాదవ్ ఇంటి ఆవరణలో మంగళవారం సమ్మక్క - సారక్క ల గద్దల నిర్మాణాలకు పూజలు నిర్వహించారు. త్వరలో సమ్మక్క - సారక్కల ఉత్సవాలు ప్రారంభమవుతున్న దృష్ట్యా, పూజారి అయిన సింగరవేన. రవి సొంత ఖర్చుతో వీటిని నిర్మిస్తున్నారు. వీటిని భక్తులు పూజల కోసం వినియోగించుకోవలని రవి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్,యాదవ సంగం నాయకులు సందేవేన కుమార్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన మోడీ హావా

**- వికాసిక్ భారత్ సంకల్ప యాత్రతో ప్రజల ముందుకు మోడీ సర్కార్**
**- అందుబాటులో సంక్షేమ పథకాలు**
**- జాతీయ దళిత మోర్చా కార్యదర్శి ఎస్. కుమార్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 09 అక్షరం న్యూస్:**
దేశంలో బీజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామ గ్రామాన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హవా కొనసాగుతుందని బిజెపి జాతీయ దళిత మోర్చా కార్యదర్శి ఎస్. కుమార్ అన్నారు. మంగళవారం సెంటనరీ కాలనీలో విలేకరులతో ఆయన మాట్లాడారు. బిజెపి 10 సంవత్సరాల ప్రభుత్వంలో ప్రపంచ దేశాల నడుమ భారతదేశం రీవీ గా నిలపబడిందని, దేశ రక్షణ సంక్షేమం, ప్రజల ఆరోగ్య స్థితిగతులను మోడీజీ ప్రభుత్వం మెరుగుపరిచిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన వికాసిక్ భారత సంకల్పయాత్రతో దేశంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన 320 సంక్షేమ పథకాలను గ్రామం స్థాయిలో ప్రజలకు అప్పటికప్పుడే సంక్షేమ పథకాల అందజేసే విధంగా దేశవ్యాప్తంగా 2500 వాహనాలను గ్రామా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారనీ, కానీ కొందరు బుద్ధిహీనులు వికాసిక్ భారత్ సంకల్ప యాత్రను బిజెపి ప్రభుత్వ ప్రచార కార్యక్రమానిగా పేర్కొంటూ వారి బుద్ధిహీనతను వెలగకుతున్నారని ఏద్దేవ చేశారు. రానున్న లోకసభ ఎన్నికల్లో దేశంలో మరోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని, మోడీ భారతదేశం అత్యున్నత శిఖరాలను అధిగమిస్తుందని వెల్లడించారు. ఈ సమావేశంలో స్థానిక బిజెపి నాయకులు ములుమూరి శ్రీనివాస్, తీగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## తెఫిసా మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తుంది

**తెఫిసారాష్ట్ర అధ్యక్షుడు పిట్టల రవీందర్.**

కరీంనగర్/సైదాపూర్,జనవరి09(అక్షరం న్యూస్):తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమానికి మత్స్యరంగ సమగ్ర అభివృద్ధికి తెలంగాణ ఫిషరీస్ సొసైటీ కృషి చేస్తుందని,తాము ఈ దిశలో కొనసాగించే కార్యాచరణలో రాష్ట్రంలోని మత్స్యకారులందరినీ భాగస్వాములను చేస్తామని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ పునరుద్ఘాటించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల ప్రత్యేక సమావేశంలో ఆయన జిల్లా కార్య వర్గం ప్రకటించారు. తెలంగాణ ఫిషరీస్ సొసైటీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా మాల కనకయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా పెసరు కుమారస్వామి ముదిరాజ్, లతో పాటుగా ఉపాధ్యక్షులుగా ఏరవేణి రామాంజనేయులు ముదిరాజ్,కూనచ్చుల మహేందర్ భూమా సంపత్ ముదిరాజ్,కార్యదర్శులుగా పప్పు సమ్మయ్య ముదిరాజ్,గొల్ల శ్రీనివాస్ ముదిరాజ్,బినమేని చంద్రమౌళి,గుండ్ల వెంకట్ ముదిరాజ్,ఘనవేని మల్లేశం ముదిరాజ్,తదితరులను ప్రకటించారు.జిల్లాలోని అన్ని మండలాలకు కమిటీలను నియమించుకున్న తరువాత పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కమిటీ నాయకులకు సూచించారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా జల వనరులతో నిండుకుండలా మారిందని,ఈ నీటి వనరులను చేపల పెంపకానికి పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం ద్వారా మత్స్యకారుల ఆర్థిక పురోభివృద్ధికి అనువైన వాతావరణం నెలకొనిఉన్నదని, ఈ దిశలో ఉమ్మడి జిల్లాలోని మత్స్యకారులందరినీ సమీకరించడంలో తెలంగాణ ఫిషరీస్ సొసైటీ కృషి చేయాలని పిట్టల రవీందర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కమిటీ నాయకులకు సూచించారు. మత్స్యరంగం అభివృద్ధిలో మత్స్య సహకార సంఘాల పాత్ర ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంటుందని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గడచిన పది సంవత్సరాల కాలంలో మత్స్య సహకార సంఘాలను పటిష్టపరిచేందుకు సరైన ప్రయత్నాలు జరగలేదని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న ప్రాథమిక మత్స్య సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించి నూతన పాలక మండలి లను ఏర్పాటు చేయాలని,నిర్ణీత కాల పరిధిలో జిల్లా మత్స్య సహకార సంఘాలకు కూడా ఎన్నికలు నిర్వహించి పూర్తిస్థాయి జిల్లా మత్స్య సహకార సంఘాల పాలక వర్గాలను ఏర్పాటుచేసి రాష్ట్రస్థాయి మత్స్య సహకార సంఘాల సమాఖ్యకు రాష్ట్ర సహకార చట్టం నిబంధనలకు అనుగుణంగా పాలకమండలిని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన తెలంగాణ ఫిషరీస్ సొసైటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగానే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు తాత్కాలిక ప్రాతిపదికన కన్వీనర్లను నియమించడం జరిగిందని,త్వరలో అన్ని జిల్లాలకు పూర్తిస్థాయి కార్య నిర్వాహక వర్గాలను ఏర్పాటు చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.రాష్ట్రంలో మత్స్యరంగం అభివృద్ధికి మత్స్యకార కుటుంబాల సంక్షేమానికి తెలంగాణ ఫిషరీస్ సొసైటీ కట్టుబడి పనిచేస్తుందని,ఈ దిశలో ఒక సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికతో తాము తమ భవిష్యత్తు కార్యాచరణను కొనసాగిస్తామని అన్నారు.



# ఓవర్ మెన్ మృతికి ఏఐటియుసి సంతాపం

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 9/అక్షరం న్యూస్:

సింగరేణి కాసిపేట మైన్ కు చెందిన ఓవర్ మెన్ మచ్చ రమేష్ మృతి పట్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సంతాపం వ్యక్తం చేస్తుందని యూనియన్ కేంద్ర కార్యదర్శి కే.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు.మచ్చ రమేష్ మృతి పై కొన్నియూనియన్ లు కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ దుష్ప్రచారాలు చేస్తున్నారని వారు తెలిపారు.ఓవర్ మెన్ రమేష్ మృతి చెందిన వార్త సోమవారం మధ్యాహ్నం సుమారు 1:45 నిముషాలకు సమాచారం రావడం జరిగిందని,సమాచారం వచ్చిన వెంటనే 2:15 నిముషాలకు గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కి చేరుకొని వారి కుటుంబానికి ధైర్యం చెప్పి,తప్పకుండా మచ్చ రమేష్ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా పోరాటం చేస్తామని తెలియజేసి అండగా నిలబడింది ఏఐటియుసి యూనియన్ అని,ఓవర్ మెన్ రమేష్ మృతి విషయాన్ని వెంటనే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లయ్య, వై.వి.రావు లకు సమాచారం అందించగానే రమేష్ మృతిని గని ప్రమాదంగా గుర్తించేంతవరకు ఆందోళన నిర్వహించండి అని కేంద్ర నాయకత్వం తెలియజేయడం జరిగింది.అనంతరం మృతి చెందిన మచ్చ రమేష్ కాసిపేట 2 ఇంక్లైన్లో విధులు నిర్వహిస్తున్నాడని తెలిసి అక్కడి ఏఐటియుసి నాయకత్వం మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ,దాగం మల్లేష్ , బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి లకు కూడా సమాచారాన్ని ఇవ్వడంతో పాటు మైనింగ్ స్టాఫ్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి వంగరి రాజేశ్వరరావు, మందమర్రి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జీ సత్యనారాయణ లకు సమాచారం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.సమాచారం తెలుసుకున్నటువంటి సంబంధిత నాయకత్వం గంట సేపట్లోనే మందమర్రి నుంచి గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కి రావడం జరిగిందని,వచ్చిన వెనువెంటనే మృతికి జరిగినటువంటి విషయాలని రమేష్ గారి కుటుంబంతో పాటు అక్కడున్నటువంటి సంబంధిత డాక్టర్ గారితో మాట్లాడి డివైసిఎంఓ దగ్గరికి వెళ్ళి మృతుడు రమేష్ మైన్ యాక్సిడెంట్ రిపోర్ట్ లో ఉండి హాస్పటల్లో మృతి చెందాడు కాబట్టి తప్పనిసరిగా దీనిని గని ప్రమాదం గానే పరిగణించాలని డిమాండ్ చేయడం జరిగింది. అప్పుడు వెంటనే డివైసిఎంఓ, కాసిపేట 2 గ్రూప్ ఏజెంట్, పర్సనల్ మేనేజర్ లు ఇట్టి విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని, గుర్తింపు సంఘంగా మీరు కూడా యాజమాన్యానికి తెలియజేయండని చెప్పడంతో , వెంటనే వాసిరెడ్డి సీతారామయ్య , కోరిమి రాజకుమార్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం వెంటనే డైరెక్టర్లతో మాట్లాడుతున్నటు వంటి సందర్భంలో, మైనింగ్ స్టాఫ్ నాయకులు కూడా డివైసిఎంఓ రూమ్ ఎదుట ఐక్యంగా ఆందోళన నిర్వహించడం జరిగిందని,



అనంతరం జరిగిన చర్చల్లో వాసిరెడ్డి సీతారామయ్య కొత్తగూడెంలో ప్రత్యక్షంగా ఉండడం వల్ల వెంటనే డైరెక్టర్లతో,చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పై ఒత్తిడి తెచ్చి దీనిని గని ప్రమాదముగా గుర్తించాలని ఏఐటియుసి డిమాండ్ చేయగా యాజమాన్యం ఒప్పుకొని సి అండ్ ఎం.డి జి.ఎం సేఫ్టీ కి తగు ఆదేశాలు ఇస్తూ సంబంధిత అధికారులకు తెలియజేయమని చెప్పిన వెంటనే జి.ఎం.సేఫ్టీ గ్రూప్ ఏజెంట్ కి ఫోన్లో హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.అనంతరం అక్కడ ఆందోళన చేస్తున్న కార్మిక సంఘ నాయకులతో యాజమాన్యం మచ్చ రమేష్ మృతిని గని ప్రమాదంగా గుర్తిస్తున్నామని తెలియజేసిన తరుణంలో ఆందోళన విరమించడం జరిగిందని,ఈ ఆందోళనలో ఎక్కడ లేనటువంటి ఒక కార్మిక సంఘం సామాజిక మాధ్యమాలలో ఇష్టం వచ్చినట్టు ప్రకటనలు ఇవ్వడాన్ని ఏఐటియుసి తీవ్రంగా ఖండిస్తుందని వారు పేర్కొన్నారు.గుర్తింపు సంఘం తో పాటు మైనింగ్ స్టాఫ్ నాయకుల ఉద్యమ ఫలితంగానే ఈరోజు మచ్చ రమేష్ కుటుంబానికి న్యాయం చేయడం జరిగిందని వారు తెలిపారు.

ఈ ఆందోళన కార్యక్రమంలో,యాజమాన్యంతో చర్చలు జరిపే క్రమంలో గుర్తింపు సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజకుమార్ లు పెద్దన్న పాత్ర పోషించడం జరిగిందని వారు తెలిపారు. సోమవారం మచ్చ రమేష్ మృతి వార్త తెలిసిన వెంటనే హాస్పిటల్ కు వెళ్లి,మృత దేహం కు పోస్ట్ మార్టం నిర్వహించిన అనంతరం బయటకు వెళ్ళే వరకు ఏఐటియుసి నాయకులు ఉన్నారని వారు తెలిపారు.మంగళవారం మచ్చ రమేష్ అంత్యక్రియల్లో కూడా మందమర్రి,బెల్లంపల్లి,రామగుండం తో పాటు ఏఐటియుసి కేంద్ర నాయకత్వం కూడా పాల్గొనడం జరిగిందని వారు పేర్కొన్నారు.

# ఓల్డ్ పెంక్షన్ స్కిం ప్రతి ఒక్క కార్మికుడి హక్కు

## ఓల్డ్ పెన్షన్ స్కీమ్ సాధనకై కొత్తగూడెం రైల్వే స్టేషన్ లో ఐ.ఎన్.టియుసి సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నేషనల్ పెంక్షన్ స్కిం తో ఉద్యోగుల కు జరుగుతున్న అన్యాయాన్ని ఖండించాలి పి.రవి




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.09/ అక్షరం టౌన్ న్యూస్

40 శాతం కార్పస్ ఫండ్ పై ఈక్విటీ ల ఆధారంగా ఉద్యోగులకు ఇచే డబ్బు అది పెన్షనే కాదని భద్రాచలం రోడ్ లోకో పైలట్ పి.రవి స్పష్టం చేశారు. కొత్తగూడెం భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ నందు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ జనరల్ సెక్రెటరీ మరియు సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జనరల్ సెక్రెటరీ మర్రి రాఘవయ్య నాయకత్వములో ఓల్డ్ పెన్షన్ స్కీమ్ సాధనకై, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ బిడిసిఆర్ బ్రాంచ్ సెక్రెటరీ జేమ్స్ పాల్ అధ్యక్షతన రీలే నిరాహార దీక్షలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. రిలే నిరాహారదీక్షలో బిడిసిఆర్ లోకో పైలట్ అయిన పి.రవి పాల్గొని మాట్లాడుతూ నేషనల్ పెంక్షన్ స్కిం పేరుతో ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు .1990 వ దశకంలో నిరుద్యోగులు మరియు రోజు వారి కూలీలను వారి వృద్ధాప్యం తరవాత ఆదుకునేందుకు అప్పటి ప్రభుత్వం ఒక కమిటీ వేసిందని ,కొద్ది కాలం తర్వాత ఆ కమిటీ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని రోజు వారి కూలీలకు ఆదాయాన్ని సృష్టించకుండా 2004 నుండి ఉద్యోగులకు దానిని ఎన్. పి.ఎస్ పేరుతో ఆపాదించారన్నారు. 40శాతం కార్పస్ ఫండ్ పై ఈక్విటీ ల ఆధారంగా ఉద్యోగులకు ఇచే డబ్బు అది పెన్షనే కాదని, కాలానుగుణంగా మారుతున్న ద్రవ్యోల్బణం కు అది పూర్తి విరుద్ధమని అన్నారు. ఎన్. పి.ఎస్ పెన్షన్ తో .రైల్వే రిటైర్మెంట్ ఉద్యోగులు సమాజంలో గాని, కుటుంబంలో గాని గౌరవంగా బతకలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అది ఆదాయపు పన్నుతో కూడిన పెన్షన్ అని ,ఎన్.పి.ఎస్ పెన్షన్ కి కుటుంబ భద్రత కూడా లేదని వివరించారు. అసలు పెన్షన్ ఎంత వస్తుందో అనే స్పష్టత కూడా ఉద్యోగుల్లో లేదని అన్నారు .ఓల్డ్ పెంక్షన్ స్కిం అనేది ఒక డిఫైనెడ్ స్కీమ్ అని, రిటైర్మెంట్ కాలానికి అప్పటి బేసిక్ లో 50 శాతాన్ని డీఏతో కలిపి ఒక నిర్దిష్టమైన పెన్షన్ ని అందచేస్తారని, కాలంతో పాటు అది పెరుగుతూ ఉంటుందని వివరించారు. ఈ పెన్షన్ కి ఆదాయపు పన్ను నుండి పూర్తిగా మినహాయింపు ఉంటుందని, ఒకవేళ పెన్షన్ దారుడు మరణించిన అతని కుటుంబానికి పెన్షన్ అందుతుందని వివరించారు. ద్రవ్యోల్బణం తో పాటు పెరిగే ఈ పెన్షన్ తో వృద్ధాప్యంలో కూడా సమాజంలో గౌరవంగా,ఒకరిపై ఆధారపడకుండా బతకడానికి అవకాశముందన్నారు. ఓల్డ్ పెంక్షన్ స్కిం అనేది ప్రతి ఒక్క కార్మికుడి మానవహక్కు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వివిధ డిపార్ట్మెంట్ ల రైల్వే ఉద్యోగులతో పాటు ముఖ్య అతిథులుగా ఐ. ఎన్. టియుసి స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎస్. ఏ.జలీల్ ,ఐ. ఎన్. టియుసి సింగరేణి కోల్ మైన్ లేబర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, ఐ. ఎన్. టియుసి కేటిపిఎస్ ఎలాక్ట్రిసిటీ బోర్ట్ మరియు జెన్కో జనరల్ సెక్రెటరీ ఎం. ఏ.మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సి అండ్ ఎం.డి గా అదనపు భాధ్యతలు చేపట్టిన బలరాంకు శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 9/అక్షరం న్యూస్:

సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరుగా నూతనం గా అదనపు భాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ కు కొత్తగూడెం ఎమ్మెల్యే,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కూనంనేని సాంబశివ రావు పూలబోకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కొత్తగూడెం లో బలరాం నాయక్ ను కలిసిన అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి కోల్ బెల్ట్ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని,బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి సింగరేణి ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సిఎండి ని కోరారు.గుర్తింపు సంఘం ఏఐటీయూసీగా అధికార యంత్రాంగానికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని,కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేద్దామని సాంబశివరావు సిఎండి కి సూచించారు.కార్మికుల సంక్షేమం,సొంతింటి నిర్మాణం కొరకు ప్రణాళికలు చేయాలని,సింగరేణి అభివృద్ధికి పాటుపడాలని ఆయన సిఎండి ని కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో కూనంనేని తో పాటు గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు వంగ వెంకట్ రమణమూర్తి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## మంత్రుల పేషిల్లో సర్పంచుల సమస్యలపై వినతి పత్రం

కరీంనగర్/సైదాపూర్,జనవరి09(అక్షరం న్యూస్)

:సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల సర్పంచు ల ఫోరం ఆధ్వర్యంలో లస్మన్నపల్లి,రామచంద్రపురం గ్రామాల సర్పంచులు కాయిత రాములు,రేగుల సుమలత అశోకులు మంగళవారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో మంత్రుల పేషీల్లో వినతి పత్రం సమర్పించారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఐటీశాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ల పేషీల్లో వినతిపత్రాలను అందించినట్లు ఫోరం అధ్యక్షుడు కాయిత రాములు తెలిపారు.వినతి పత్రంలో ప్రధానంగా సర్పంచుల పదవీకాలం ఫిబ్రవరి 2తో ముగియనుడంతో ఒక సంవత్సరం పాటు సర్పంచులకే పర్సన్ ఇన్చార్జిలుగా కొనసాగించాలని,పెండింగ్ నిధులను విడుదల చేయాలని, ఫ్రీజింగ్ ను ఎత్తివేయాలని పెండింగ్లో ఉన్న స్టేట్ ఫైనాన్స్ 15 ఫైనాన్స్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని,గ్రామాల్లో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు నిధులను విడుదల చేయాలని,అప్పుల బాధతో మృతి చెందిన సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలని, ఉపసర్పంచ్ చెక్ పవర్ రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని, గ్రామపంచాయతీలకు రావలసిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.



## వ్యాయమం వల్ల శారీరక మరియు మానసిక ఆరోగ్యం సొంతం

-ఖమ్మం జిల్లా డిస్ట్రిక్ట్ మెన్ అండ్ ఉమెన్ మాస్టర్స్ బెంజ్ ప్రెస్ ఛాంపియన్ 2024 ప్రారంభం

-మాస్టర్స్ బెంజ్ ప్రెస్ ఛాంపియన్ పోటీలను ప్రారంభించిన కవర్తపు మురళి ,ఎం.డి. అశ్రిఫ్




ఖమ్మం జిల్లా/ కమాన్ బజార్ /జనవరి.09/ అక్షరం న్యూస్

వ్యాయామంతో శారీరక, మానసిక ఆరోగ్యం రెండూ మెరుగవుతాయని మాజీ సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు ఎం.డి.అశ్రిఫ్ పేర్కొన్నారు. మంగళవారం క్లాసిక్ జిమ్ నిర్వాహకులు మనోజ్ ఆధ్వర్యంలో 2024 ఖమ్మం డిస్ట్రిక్ట్ మెన్ అండ్ ఉమెన్ మాస్టర్స్ బెంజ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ పోటీలను కార్పొరేటర్ కవర్తపు మురళి తో కలిసి సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అశ్రిఫ్ రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అనేది జీవితకాలంలో మనం అలవర్చుకోగల ఆరోగ్యకరమైన అలవాట్లలో ఒకటని, వ్యాయమం వల్ల శారీరక మరియు మానసిక ఆరోగ్యం మన సొంతమవుతుందని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్ హుస్సేన్ , నాయక్ పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్టు ఫుట్ బాల్ మరియు బ్యాట్మింటన్ పోటీలు ప్రారంభం

టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్టు క్రీడలను ప్రారంభించిన 5,6,7 దశల చీఫ్ ఇంజనీర్లు పి.వెంకటేశ్వరరావు ,ఎం. ప్రభాకరరావు

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జనవరి.09/ అక్షరం న్యూస్

క్రీడల్లో ఉద్యోగులు మంచి శ్రమ పట్టుదలతో ఆడి పోటీలలో విజయం కోసం కృషి చేయాలని 5,6,7 దశల చీఫ్ ఇంజనీర్లు పి.వెంకటేశ్వరరావు ,ఎం. ప్రభాకరరావు కోరారు. మంగళవారం పాల్వంచ మండలంలోని కేటిపిఎస్ కాలనీలోని విద్యుత్ కలాభారతి గ్రౌండ్ లో ప్రారంభమైన టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్టు ఫుట్ బాల్ మరియు బ్యాట్మింటన్ పోటీలను చీఫ్ ఇంజనీర్లు ప్రారంభించారు. ఈ పోటీల్లో మొత్తం హైడల్ థర్మల్ ప్రాజెక్టుల నుంచి 15 జట్లు పాల్గొననున్నాయని , నాగార్జునసాగర్ , శ్రీశైలం , పోచంపాడు , విద్యుత్ సౌధ ,బిటిపిఎస్ మణుగూరు , కెటిపిపి భూపాలపల్లి ,కేటిపిఎస్ కొత్తగూడెం 5,6,7 ,సింగూరు ,జూరాల నుండి జట్లు ఈ ఫుట్బాల్ ,బ్యాట్మింటన్ పోటీలలో పాల్గొననున్నారని నిర్వాహకులు వివరించారు.ఈ సందర్భంగా 5,6,7 దశల చీఫ్ ఇంజనీర్లు పి.వెంకటేశ్వరరావు ,ఎం. ప్రభాకరరావు మాట్లాడుతూ క్రీడలు మంచి ఆరోగ్య దేహ దారుఢ్యాన్ని పెంపొందించేందుకు ఉపయోగ పడతాయని,ఉద్యోగులు క్రీడల్లో రాణించి విద్యుత్ సంస్థ పెరు ప్రతిష్టలు పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆనంద్ , వై .వెంకటేశ్వర్లు , టి.విరస్వామి, కె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.






## ఫాతిమా షేక్ జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి...

### - మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా...




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /జనవరి 9/ అక్షరం న్యూస్ :

భారతదేశపు మొట్ట మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జీవితాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఫాతిమా షేక్ 193 వ జయంతిని మంగళవారం పురస్కరించుకుని లక్ష్మిదేవిపల్లి మండలంలోని మండల ప్రజా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాలలో గత 20 ఏళ్ళుగా పని చేస్తున్న షాజియా తబసుంను ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో యాకూబ్ పాషా మాట్లాడుతూ... ముస్లింలకు భారత దేశంలో ఆధునిక విద్య అందించడానికి పునాదులు వేసి, సంఘ సంస్కర్తగా ఫాతిమా షేక్ పని చేసి, బేటీ పడావో, బేటి బచావో కు ఆద్యురాలుగా నిలిచారని కొనియాడారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి పాటు పడటంతో పాటు ఖాళీగా ఉన్న వందలాది ఉర్దూ టీచర్ల బర్తీకి శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా నాయకులు హుస్సేన్ ఖాన్, షకీల్, జాకీర్ హుస్సేన్, ఆయోషా నిస్వాన్ మదర్సా నిర్వాహకురాలు అయోషా తో పాటు స్థానిక ముస్లీంలు పాల్గొన్నారు.

## పైరవీలతోనే కాలం వెళ్లదీసిన టిబిజికెఎస్

-సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి సమ ప్రాధాన్యత

-వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి, రాజ్ కుమార్




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.09/ అక్షరం న్యూస్ :

సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం రెండింటికీ సమ ప్రాధాన్యతనిస్తూ గుర్తింపు సంఘ భాద్యతను నెరవేరుస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్రకమిటీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం శేషగిరిభవన్ నందు జరిగిన యూనియన్ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్, కార్పొరేట్ బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశానికి వారి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గడిచిన ఆరేళ్ళ బీఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ హయాంలో కార్మికులకు ఎలాంటి న్యాయం జరగకపోగా పైరవీలతోనే కాలం వెళ్లదీశారని విమర్శించారు. ఒక్క కొత్త భూగర్భ గని ప్రారంభించలేని దుస్థితి నెలకొందని అన్నారు. ఇష్టారాజ్యంగా సింగరేణి సొమ్మును, కార్మికుల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి దోచిపెట్టడం మినహా గత గుర్తింపు సంఘం సంస్థకు, కార్మికులకు చేసిన మేలు ఏమిలేదన్నారు. కొత్త భూగర్భ గనులు, బొగ్గు ఆధారిత పరిశ్రమలు, కార్మికులకు సొంతింటి కల అమలు, కార్మిక చట్టాలు, హక్కుల రక్షణే ధ్యేయంగా ఏఐటీయూసీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. యాజమాన్యానికి అన్నివిధాలా సహకరిస్తూ సంస్థను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వట్టికొండ మల్లికార్జున్ రావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి సింగరేణి ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

### సిఎండి గా భాద్యతలు చేపట్టిన బలరాంకు శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.09/ అక్షరం టౌన్ న్యూస్

సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన బలరాం కు కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవఅధ్యక్షులు కూనంనేని సాంబశివరావు మంగళవారం కొత్తగూడెంలో బలరాం ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై ప్రత్యేక ద్రుష్టి సారించి కోల్ బెల్ట్ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి సింగరేణి ప్రాంతాలను అభివృద్ధి చేయాలనీ కోరారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీగా అధికార యంత్రంగానికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని, కార్మికుల సంక్షేమం, సమస్యల పరిస్కారం కోసం సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. కార్మికుల సంక్షేమం, సొంతింటి నిర్మాణం కొరకు ప్రణాళికలు చేయాలని, కొత్తగూడెం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కూనంనేని తోపాటుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు వంగ వెంకట్ రమణమూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ జనవరి 9/ అక్షరం న్యూస్ :/ తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మంజిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ అభినందన వేడుకలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం మల్లెమడుగు, ఎదులాపురం కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన...



ఖమ్మంజిల్లా / ఖమ్మం రూరల్/ జనవరి 9/ అక్షరం న్యూస్ :/

రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు పాలేరు నియోజకవర్గంలో పర్యటించ నున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాటు పూర్తి చేశారు. ఖమ్మం రూరల్ ఏసిపి బస్వారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి కలిసి కూసుమంచి మండల కేంద్రంలో పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. పాలేరు నియోజకవర్గ నుంచి ఎన్నికలో గెలిచిన అనంతరం తొలిసారి మంత్రి హోదాలో క్యాంప్ కార్యాలయంలోకి ప్రవేశించనున్నారు. ఈ సందర్భంగా తనను గెలిపించిన అభిమానులందరు కలిసి కృతజ్ఞతలు తెలపనున్నారు. ఈ కార్యక్రమానికి సుమారు పదివేల మంది కాంగ్రెస్ శ్రేణులు వస్తారని అంచనా వేస్తున్నారు. వచ్చిన వారందరికీ మధ్యాహ్నం విందు భోజనం వసతి కల్పిస్తున్నట్లు క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ బోడ మంగీలాల్



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 9 /అక్షరం న్యూస్ :/

పాలేరు శాసనసభ సభ్యులు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో

తిరుమలాయపాలెం మండల ఎంపీపీ బోడ మంగీలాల్ మంగళవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రధాన సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందఅని మండల అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టినీ సారించాలనీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన కార్యక్రమం మండల వ్యాప్తంగా ప్రజల నుంచి వస్తున్న ప్రజా స్పందనను వారి దృష్టికి తీసుకెళ్లానన్నారు.

## ఉద్యమకారులకు ఆర్థిక సహాయం అందించాలి...

- యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చసందీప్ కుమార్...



బచ్చన్నపేట/జనవరి9/అక్షరం న్యూస్:

తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేయాలని యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చసందీప్ కుమార్ అన్నారు. తెలంగాణ అమరవీరుల పథకం ద్వారా పది లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందించాలని గత ప్రభుత్వం నిశ్చయించింది. బచ్చన్నపేట మండలానికి చెందిన భాశెట్టి వెంకటేశ్వర్లు పేరును ప్రకటించినప్పటికీ, నేటి వరకు కూడా వారి కుటుంబానికి ఎలాంటి సాయం అందలేదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి చిన్నారెడ్డి కలిసి మాట్లాడారు. వెంటనే స్పందించిన ఆయన జనగామ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థిక సాయం అందించే విదంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 9/ అక్షరం న్యూస్ : భద్రాచలం పట్టణ అధ్యక్షులుగా జంపాల ప్రభాకర్ ప్రధాన కార్యదర్శిగా అందుర్తి రాజకుమార్ కోశాధికారిగా సోమనపల్లి నాగేశ్వరరావు ఉపాధ్యక్షులుగా ఆదిమూల శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు కార్యదర్శులుగా వై ఉపేందర్ ,వై నరహరి ,యం రామకృష్ణ, పి నాగేంద్ర, కె మధు గార్లు ఎన్నికైనారు ఈ సమావేశానికి జిల్లా నాయకులు కొంగర శ్రీను మల్లాజీ కుమారస్వామివెలగంటి రఘునాథ బాబు అధ్యక్షుల ఎన్నికలు జరిగినవి వాళ్ళ ఆధ్వర్యం కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. శ్రీను, రవి, సత్యనారాయణ, స్వామి,సాయి నరసింహారావు, పాల్గొన్నారు.

# విద్యకు నైపుణ్యం ఉంటే కొలువుల ప్రపంచంలో విజయం సాధించడం ఖాయం






### మని జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్%శ్రీ% జనవరి 9: యస్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కొత్తగూడెం జిల్లాలో నమోదై ఉన్న కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్ మరియు రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్కు షాపుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సహాయ కార్మిక అధికారి షర్ఫుద్దీన్ మాట్లాడుతూ ఎంతటి విద్యావంతులకైనా నైపుణ్యం ముఖ్యమని చెప్పారు .తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధికి నైపుణ్యాభివృద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. సెట్విన్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సంయుక్తంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారని, 46 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్లైన్ శిక్షణ మరియు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తుందని చెప్పారు. ఉచిత ఆన్లైన్ శిక్షణకు సెట్విన్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ వారితో కలిసి సంయుక్తంగా ఆ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమలో పాల్గొన్న ప్రిన్సిపల్ హావిన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సంస్థ ఉచితంగా అందిస్తున్న విద్యా కోర్సులను వినియోగించుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కోఆర్డినేటర్ యు నాగేశ్వరావు, ప్రాజెక్టు లీడ్స్ సాదిక్, జి సూరిబాబు పాల్గొని 210 మంది విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా..ఇగ్నైట్ ఫెస్ట్











- అపురూపం గిరి బిడ్డల విజ్ఞాన ప్రదర్శనలు
- ఆకట్టుకున్న బాల బాలికల ఆటపాట
- రెండో రోజు కొనసాగిన ఇగ్నైట్ ఫెస్ట్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ జనవరి 9 భద్రాచలం: ఆలోచన రేకెత్తించే విజ్ఞాన ప్రదర్శనలు... అబ్బురపరిచే కళా సవ్వడి... వీరు పిల్లలా... లేక పిడుగులా సంభ్రమాశ్చర్యం... భళా గిరి బిడ్డలు.. .భద్రాచలం గిరిజన గురుకులం విద్యాసంస్థలో గిరి బిడ్డల పెస్ట్.. ఆ బాల గోపాలన్నీ మరిపిస్తోంది.ఇందుకు సంబంధించి వివరాలు....

భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ స్టేట్ ఇగ్నైట్ ఫెస్ట్ ఇతోస్ ప్రోగ్రాం రెండవ రోజు మంగళవారం కూడా ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి 33 జిల్లాలకు చెందిన 1500 మంది బాల బాలికలు ఈ ఇగ్నైట్ ప్రోగ్రాంలో పాల్గొంటున్నారు. యూత్ పార్లమెంటు, యుఎన్ఓ, ఫ్లోర్ ఆర్ట్, స్పెల్ బి,ఫ్యాషన్ షో, వ్యాసరచన, వకృత్వ, స్పాట్ డ్రాయింగ్, వీడియో మేకింగ్, స్టోరీ టెల్లింగ్, సైన్స్ ఫెయిర్, పాటల పోటీ, గ్రూప్ డాన్స్ తదితర 28 అంశాల్లో పోటీలు నిర్వహిస్తుండగా బాల బాలికలు అత్యంత ఉత్సాహంగా పాల్గొంటున్నారు.గెలుపొందిన బాలబాలికలకు పారితోషికంతో పాటు, ప్రశంసా పత్రం, ట్రోఫీలు అందజేస్తున్నారు. ప్రతి పోటీ రసవత్తరంగా సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రీజియన్ లో నిర్వహించిన ఇగ్నేట్ ఫెస్ట్ లో పాల్గొని గెలుపొందిన బాల బాలికలు ఈ స్టేట్ మీట్ లో పాల్గొంటూ ఉండటంతో.. ప్రతి పోటీ ఆసక్తికరంగా సాగుతోంది.ప్రధానంగా యూత్ పార్లమెంట్, యు ఎన్ ఓ సెట్టింగ్, బాలబాలికల ప్రదర్శిస్తున్న తీరు అపురూపంగా ఉంటుంది. నిజంగా ఇది పార్లమెంటు, ఐక్యరాజ్యసమితి కార్యాలయాల సమావేశ ప్రాంగణాల..? అని ఆశ్చర్యపరిచేలా బాలబాలికల ప్రదర్శనలు ఉంటున్నాయి. పట్టణంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బాల బాలికలు ఈ ఇగ్నైట్ ఫెస్ట్ లో పాల్గొని, గిరి బిడ్డలు ప్రదర్శిస్తున్న విద్యా వైజ్ఞానిక, సాంస్కృతిక అంశాలను పరిశీలిస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

### ఇగ్నైట్ విజ్ఞానాన్ని పంచుతుంది : ఎం. శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సెక్రటరీ ఏ సి ఏ డి

భద్రాచలం గిరిజన గురుకులంలో నిర్వహిస్తున్న ఇగ్నైట్ ఫెస్ట్ ఇతోష్ గిరి బిడ్డలకు ఎంతగానో విజ్ఞానం పంచుతోందని గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ ఏ సి ఏ డి శ్రీ ఎం. శ్రీనివాసరెడ్డి గారు అభిప్రాయపడ్డారు. ఇగ్నైట్ పేస్ట్ లో రెండవ రోజు మంగళవారం జరిగిన వివిధ అంశాలకు సంబంధించిన పోటీలను స్వయంగా పరిశీలించి అనంతరం మాట్లాడారు. మొత్తం 28 అంశాల్లో బాలబాలికలు పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఇగ్నైట్ ఫెస్ట్ వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి తరలివచ్చిన బాలబాలికలకు మర్చిపోలేని వేడుకని తెలిపారు. ఇటువంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా బాలబాలికల్లో మరింత సృజనాత్మక శక్తి పెంపొందుతుందన్నారు. విద్యతోపాటు గిరి బిడ్డలు అన్ని రంగాల్లో రాణించాలంటే... ప్రతి అంశంపై దృష్టి సారించి ముందుకు సాగాలని కోరారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని వెల్లడించారు.

### విజయవంతంగా ఇగ్నైట్ ఫెస్ట్.. ఎస్ శ్రీనివాస కుమార్, ఓఎస్డీ గిరిజన గురుకులాలు

శ్రీ ఎస్ శ్రీనివాస కుమార్, ఓఎస్డీ ఏసి ఏడి గిరిజన గురుకులాలభద్రాచలం గిరిజన గురుకులంలో నిర్వహిస్తున్న ఇగ్నైట్ ఫెస్ట్ విజయవంతంగా సాగుతోందని గిరిజన గురుకులాల ఓఎస్డి శ్రీ ఎస్ శ్రీనివాస కుమార్ గారు తెలిపారు. రెండవ రోజు కొనసాగిన ఇగ్నైట్ ఫెస్ట్ ప్రోగ్రామ్ ని స్వయంగా పరిశీలించిన ఆయన అనంతరం మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాల బాలికలకు, స్టాఫ్ కు భోజన, వసతి సౌకర్యం కల్పించి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ ఇగ్నైట్ ఫెస్ట్ లో ఉల్లాసంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని, వారు అనేక అంశాల్లో అవగాహన పొందుతున్నారని తెలిపారు. చిన్నప్పటినుంచే గెలవాలనే తపన వారికి ఇప్పటినుంచే అలవడుతోందని వెల్లడించారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయి అన్నారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పోటీలు సాగుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో...గిరిజన గురుకులాల ఓఎస్డి, సీఈ ఎస్ సుమలత గారు,భద్రాచలం ఐటిడిఏ గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వర రాజు గారు, వరంగల్ ఆర్ సి ఓ డి ఎస్ వెంకన్న గారు, మహబూబ్ నగర్ ఆర్ సి ఓ కే నాగార్జున గారు, మహబూబాబాద్ ఆర్ సి ఓ పి అగస్టీన్ గారు, నల్గొండ ఆర్ సి ఓ కే లక్ష్మయ్య గారు,అదిలాబాద్ ఆర్ సి ఓ వి గంగాధర్ గారు, మెదక్ ఆర్ సి ఓ సంపత్ కుమార్ గారు, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, స్టాఫ్, బాల, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల మధ్య చిచ్చుపెట్టిన ఒక్క రూపాయికే చీర

### పోలీసుల అదుపులో వస్త్ర దుకాణ యజమాని




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జనవరి 9/ అక్షరం న్యూస్ : ఒక రూపాయి చీర కోసం మహిళలు భారీగా చీరల దుకాణం వద్దకు చేరుకున్నారు. అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఒక వస్త్ర దుకాణ యజమాని ఒక్క రూపాయికే చీరలు ఇస్తామని ప్రకటించడంతో ఉదయం నుంచి షాప్ ఎప్పుడు తీస్తారా అని కాపు కాసారు. గత రెండు రోజులుగా చుట్టుపక్కల గ్రామాల్లో ఒక రూపాయికే చీర ఇస్తామని ఆటోలో ప్రచారం చేయడంతో చీరల కోసం మహిళలు దుకాణం వద్ద ఎగబడ్డారు. 1రూపాయి చీర కోసం మహిళలు ఒకరిని ఒకరు నెట్టుకున్నారు. భారీగా కదిలి వచ్చిన మహిళలు ఒకేసారి దుకాణంలోకి రావడంతో వస్త్ర దుకాణ యజమాని అందరినీ బయటికి నెట్టేసి దుకాణాన్ని మూసివేశాడు. దుకాణం తెరవడం లేదని మహిళలు ఆందోళనకు దిగడంతో పోలీసులు అక్కడికి చేరుకొని వస్త్ర దుకాణ యజమానిని అదుపులోనికి తీసుకున్నారు. చాలామంది మహిళలు ఒక్క రూపాయి చీర కోసం మధ్యాహ్నం వరకు దుకాణం వద్ద నిరీక్షించి వెనుదిరిగారు.

## 19,0870 దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి

• 1,42,355 దరఖాస్తులను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయు విధంగా చర్యలు చేపట్టాలి...



భద్రాద్రికొత్తగూడెం జిల్లా /కొత్త గూడెం/జనవరి 9/అక్షరం న్యూస్ జిల్లాలోని 481 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీల్లో నిర్వహించిన ప్రజా పాలన అభహస్తం గ్రామసభల్లో 3,33,225 దరఖాస్తులు రాగా మంగళవారం వరకు 19,0870 దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మిగిలిన 1,42,355 దరఖాస్తులను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయు విధంగా చర్యలు చేపట్టాలని నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులను, తహసీల్దార్లను, ఎంపిడివోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు..



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 9, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్రెపల్లి గ్రామానికి గంజాయి అక్రమ రవాణా చేయడానికి వచ్చిన వ్యక్తి ను టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ. ప్రసాద్, సిబ్బంది, అదుపులోకి తీసుకున్నారు. నమ్మదగిన సమచారం మేరకు గర్రేపల్లి గ్రామం లో అనుమాన స్పదంగా కనబడిన వ్యక్తి ను తనిఖీ చేయగా సుమారు,35,000/- రూపాయలవిలువ గల1.750 కిలోల డ్రై గంజాయి లభించింది. విచారణలో నిందితుడి పేరు నలిమేల వినోద్, కుక్కల గూడూరు గ్రామ నివాసిగా గుర్తించారు. వృత్తి రీత్యా డ్రైవర్ పనిచేస్తూ చెడు అలవాట్లకు, గంజాయి కి బానిసై, తను తాగడం కోసం, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో ఒడిస్సా లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతంలోని అమాయకపు స్టూడెంట్స్, యువత కి ఎక్కువ ధరకు అమ్ముతానని విచారణ లో నిందితుడు తెలిపారు. తదుపరి విచారణ కోసం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు రామగుండం కమిషనరేట్ నుంచి వెలువడిన ఒక ప్రకటన లో తెలిపారు.

## రైల్వే లో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

• రైల్వే కార్మికులకు అండగా సిపిఐ ఉంటుంది ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.09/ అక్షరం టౌన్ న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ రైల్వే స్టేషన్ నందు రైల్వే కార్మిక యూనియన్ (ఎ సిఆర్ఎంయు) వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలుపరిచిన కొత్త పెన్షన్ విధానం రద్దు చేయాలని రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు కార్మికుల దీక్షకు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం వలన రైల్వే కార్మికులు వారికి రావలసిన రాయితీలను కోల్పోతున్నారని అన్నారు. దేశంలో అతిపెద్ద సంస్థ రైల్వే సంస్థ నందు లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేస్తున్నారని దేశ ఆర్థిక వ్యవస్థలో రైల్వే ద్వారా ఆదాయం భారీగా సమకూరుతుందని అన్నారు. కార్మికులకు రావలసిన రాయితీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని ,ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ అనంతరం తనకు వచ్చే పింఛన్ పై ఆధారపడి జీవనం సాగిస్తుంటాడని అన్నారు. ప్రభుత్వం అమలుపరిచిన కొత్త పెన్షన్ విధానం వలన ఎంతగానో నష్టపోతుందని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు .కార్మికులకు సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ కార్మిక సంఘం అన్నివేళలా అండగా నిలుస్తుందని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా, సికింద్రాబాద్ డివిజనల్ ప్రెసిడెంట్ ఎస్. కే .కాజా బాబా, భద్రాచలం రోడ్ రైల్వే కార్మిక నాయకులు కొలా వెంకటేశ్వర్లు, బస్వారి పుల్లయ్య, ఓం కుమార్, పవన్, రామారావు, రవి రాజ్, నవీన్, రవితేజ, నాగరాజు, వై గోపాలరావు, లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో వైభవంగా మంగళహారతుల వేడుకలు



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 9, అక్షరం న్యూస్.

పవిత్రమైన ధనుర్ మాసంలో మంగళహారతులతో కూడిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం లో నిర్వహించారు. మంగళవారం మహిళలు సామూహికంగా స్వామి వారికి మంగళహారధులను సమర్పించారు . ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా, తిరుప్పావై 30 పాశురాలలో ఈరోజు 24వ పాశురం మంగళ హారతులకు సంబంధించినది కావడంతో మహిళలు పెద్ద ఎత్తున ఇందులో పాల్గొన్నారు.తిరుప్పావై ధనుర్మాస వ్రతంలో భాగంగా స్వామి వారికి మంగళం పాడతారు. ఉదయాన్నే మహిళలు ఇంటి నుంచి మంగళ హారతులను తీసుకుని వచ్చి ఆలయము లో అన్రు ఇవ్వలగం. అనే పాశురాన్నీ అనుసంధానం చేసి మంగళహారతులతో స్వామివారికి నివేదిస్తారు. దాంతో పాటే మహిళలు భక్తులు మంగళ హారతుల పాటలను కూడా స్వామివారికి నివేదించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అర్చకులు సావిత్రి శ్రావణ్ కుమార్ హరిణి, శ్రీ వేంకటేశ్వర శరణాగతి గోష్టి నిర్వహణ బాధ్యులు సాదుల సుగుణాకర్ సునీత దంపతులతో పాటు ఎం.పీ.పీ బాలాజీ రావు స్వరూప,పోదిల్లా రమేష్, వాసాల రవీందర్ సాధుల శివ సాయి, పల్ల సదాలక్ష్మి జలజ పల్లా లలిత రాజమణి,కట్టా రమ, దీప తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాల్సిందే

• రైల్వే మజ్దూర్ యూనియన్ డిమాండ్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జనవరి 9 : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని కొన సాగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జనగామ రైల్వే స్టేషన్ ఎదుట మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలేరు బ్రాంచ్ వైస్ చైర్మన్ తాదూరి శ్రీనివాస్, డివిజన్ యూత్ కమిటీ సభ్యులు కిరణ్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలని, పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశా రు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల డబ్బును షేర్ మార్కెట్లో పెట్టి జూదం ఆడుతుందన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, ఆ హక్కును ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసేంతవరకు ఉద్యమించి తీరుతామన్నారు. ఈ దీక్షలో కె నాగరాజు తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడి వెనుక ఎర్రజెండా అండగా ఉంటుంది

• మహనీయ నాయకుల అడుగుజాడల్లో నడుస్తాం
• సింగరేణిలో కొత్త భూగర్భ బావులు తీసుకొస్తాం
• పాల్వంచ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తాం ,జర్నలిస్టుల ఇంటి కల నెరవేరుస్తాం
• ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు ఆత్మీయ సమ్మేళనం లో ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.09/ అక్షరం టౌన్ న్యూస్ :ఎమ్మెల్యే గెలిపించి ఆదరించిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు అని ఎమ్మెల్యే వనమా ఆత్మీయ సమ్మేళనంలో తెలిపారు.

మంగళవారం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేనీ సాంబశివరావు స్థానిక తాటిపల్లి హోటల్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కొత్తగూడెం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి విలేకరులతో సంభాషించారు. కొత్తగూడెం పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు గతంలో ఆయన ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో శ్రీకారం చుట్టానన్నారు. కొత్తగూడెంలోని బైపాస్ రోడ్, హరిత హోటల్ లాంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి నిధులు మంజూరు చేయించానన్నారు. రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఎంతోమంది మహోన్నతుల సమ్మేళనం అని ఆయన అన్నారు. గతంలో ఎంతోమంది మహానుభావులు కార్మిక నాయకులుగా ఇక్కడ ప్రాతినిధ్యం వహించారన్నారు. సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ పై అపార నమ్మకంతో గెలిపించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక సమస్యలపై పోరాడి వారి జీవితాలకు వెలుగు బాటలు వేస్తామన్నారు. సింగరేణిలో బొగ్గు తరిగిపోతున్న ఈ సమయంలో కొత్త బావులకు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టాల్సిన సమయం వచ్చిందన్నారు .

సింగరేణి సంస్థలు ఏఐటీయూసీ ఆవిర్భవించి 84 సంవత్సరాలు కాలం పూర్తయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని పనిచేస్తున్న ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగుల సమస్యలు తీర్చడంలో సిపిఐ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ముందుంటుందని చెప్పారు. నేటి సమాజంలో కామ్రేడ్ల పాత్ర ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో జంట పట్టణాలైనా పాల్వంచజ్ కొత్తగూడెం రెండు ప్రాంతాలను కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లో పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు జరిపి వారికి తగు న్యాయం చేస్తానన్నారు. ఎంతోకాలంగా జర్నలిస్టులు వేచి చూస్తున్నా ఇళ్ల స్థలాల పరిష్కారం కొరకు త్వరలోనే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజకుమార్, వంగా వెంకట్, వీరస్వామి, కృష్ణమూర్తి, మండల కార్యదర్శులు చంద్రగిరి శ్రీనివాసరావు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, సిపిఐ జిల్లా నాయకులు దుర్గారాశి వెంకన్న, గెద్దాడి నగేష్, కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన సింగరేణి భవనాలను అన్ని హంగులతో నూతనంగా నిర్మించాలి

• నిర్మాణాలు పూర్తయిన వెంటనే ప్రస్తుతం వ్యాపారాలు చేసుకుంటున్న వారికే అప్పగించాలి
• సింగరేణి వ్యాపార సముదాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే, సింగరేణి సిఎండి బలరాం



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.09/ అక్షరం టౌన్ న్యూస్ : కొత్తగూడెం పట్టణంలోని రైతు బజార్ ఏరియాలోని సింగరేణి వ్యాపార సముదాయాలను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో కలిసి మంగళవారం పరిశీలించారు. వ్యాపారులను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సింగరేణి సంస్థకు చెందిన ఈ సముదాయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు సింగరేణి అధికారితో కలిసి కూనంనేని ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఈ భవనాలు పురాతనమైనవి కావడం వలన వ్యాపారస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులకు వివరించారు. పాత భవనాల స్థానంలో వెంటనే కొత్తవి నిర్మించాలని, వ్యాపారులకు నష్టం జరగకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలనీ కోరారు. సముదాయాల్లో సకల సౌకర్యాలు కల్పించాలని, కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంతాల నుండి అనునిత్యం వ్యాపార కార్యకలాపాలు చేయుటకు అనేక మంది రైతులు, వ్యాపారస్తులు వస్తుంటారని ,వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఆధునిక పద్ధతిలో కొత్త భవనాల నిర్మాణం చేపట్టాలని కోరారు. భవన నిర్మాణాలు పూర్తయిన వెంటనే ప్రస్తుతం వ్యాపారాలు చేసుకుంటున్న వారికే అప్పగించాలని కోరారు. వారి వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా నాయకులు గెద్దాడి నగేష్, వంగా వెంకట్ తదితరులు ఉన్నారు.

## డీఎంఎఫ్టీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

• బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్..
• సి అండ్ ఎండి బలరాంకు వినతిపత్రం...



భద్రాద్రికొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /జనవరి 9/అక్షరం న్యూస్ :

సింగరేణిలో డీఎంఎఫ్టీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సీ అండ్ ఎండి గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన బలరాం కు అభినందనలు తెలియజేసి, డీఎంఎఫ్టి నిధుల అవకతకలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ బొగ్గు, ఇసుక, ఇతర ఖనిజాల తవ్వకాల ద్వారా వచ్చే ఆదాయం నుండి కేటాయించిన నిధుల్లో 60 శాతం నిధులను సింగరేణి ప్రభావిత గ్రామాల్లో 40 శాతం ప్రభావితం లేని గ్రామాల్లో ఖర్చు చేయాలి కానీ అందుకు విరుద్ధంగా సింగరేణికి సంబంధం లేని జిల్లాలకు సుమారు రూ.507 కోట్లను అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ కు సుమారు రూ.279 కోట్లను,మైనింగ్ శాఖకు రూ.5 కోట్లను దారి మళ్లించారని ఆరోపించారు. కోట్ల రూపాయల సింగరేణి డీఎంఎఫ్టి నిధులను దారి మళ్లించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సాయి,చేనిగారపు నిరంజన్ కుమార్,అల్లకొండ శరత్, నాని తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ లకు రేడియం స్టిక్కర్లను వేయించుకోవాలి.. ఏఎస్పీ పరితోష్ పంకజ్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 9/ అక్షరం న్యూస్: ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల రేటును తగ్గించే ప్రయత్నంలో భద్రాచలం పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్ లకు రేడియం స్టిక్కర్లు వినియోగం, ఉపయోగాల కు సంబంధించి అవగాహణ సదస్సును బ్రిడ్జి సెంటర్ లో ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 25 ట్రాక్టర్లను పట్టుకొని వాటికి రేడియం స్టిక్కర్లను వేపించారు.ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లడుతూ భారీ వాహనాల్లో తక్కువ దృశ్యమానత,ప్రతిబింబించే రేడియం స్టిక్కర్లు లేకపోవడం తరచుగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా మారిందని ఆయన పేర్కొన్నారు. రానున్న 15 రోజుల వరకు ఇందుకు సంబంధించిన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలకు రేడియం స్టిక్కర్లు లేని వాహనదారులు స్థానిక ఆర్టీవో కార్యాలయం వద్ద వాటిని పొందాల్సిందిగా ఏఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. పరిమితికి మించి వాహనాల్లో వస్తువులను,జామాయిల్ కర్ర లోడ్ లను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కవాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌వాడకాన్ని తగ్గించారని, హెల్మెట్ వాడితే మీ కుటుంబమే సురక్షితంగా ఉంటుందని, పోలీసులు జరిమానావిధిస్తారని నాసిరకం హెల్మెట్లు వాడవద్దు అని, ఐఎస్ఐఐ మార్కు ఉన్న హెల్మెట్లు మాత్రమే ఉపయోగించాలనిఆయన తెలిపారు. రాత్రి సమయాల్లో అత్యవసరంగా వాహనాల పై తిరుగుతూ పోలీసులకు పట్టుబడితే కఠినచర్యలు తీసుకుంటామని, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు ఎవరు చేసినా వారి పై ఎంతటి చర్యలుతీసుకోవడానికి కూడా వెనుకాడబోమని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐ పీవీఎన్ రావు, ట్రాఫిక్, టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ల వెనుక భాగాన రేడియం స్టిక్కర్లు తప్పనిసరి...

• రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా వాహనదారులు భద్రతా నియమాలను పాటించాలి :ఎస్పీ రోహిత్ రాజు...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /జనవరి 9/అక్షరం న్యూస్ :

రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ముఖ్యంగా ట్రాక్టర్ల యజమానులు ట్రక్కుల వెనుక భాగాన రేడియం స్టిక్కర్లను అంటించి వెనుక నుండి వచ్చే వాహనదారులకు కనిపించే విదంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇప్పటికే జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లా పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## నూతన ఎస్పి రోహిత్ రాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీవీపీఎస్



- ఫ్రెండ్లీ పోలీస్ అనే మాటకు నిలువెత్తు నిదర్శనం రోహిత్ సార్ : సతీష్ గుండపునే ని

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.09/ అక్షరం క్రైమ్ న్యూస్‌బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బిరుదురాజుల రోహిత్ రాజ్ ఐపిఎస్ ను మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసిన తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టి వి పి ఎస్) సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, విజేఏసీ చైర్మన్ సతీష్ గుండపునేని మాట్లాడుతూ కరోనా మొదటి, రెండు లాక్డౌన్లో కొత్తగూడెం ప్రజలకు వారు చేసిన సేవలు వెలకట్టలేనివని, ఫ్రెండ్లీ పోలీస్ అనే మాటకు నిలువెత్తు నిదర్శనం అని రాబోయే రోజుల్లో వారి సేవలు జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల తో పాటు దివ్యాంగులకు అందడం సంతోషనీయమన్నారు, కేంద్ర ప్రభుత్వం ద్వారా అమల్లోకి వచ్చిన 2016 దివ్యాంగుల హక్కుల చట్టంపై విస్తృతంగా ప్రచారం చేస్తూ దానిని కఠినంగా అమలు చేయాలని అన్నారు. అనంతరం రోహిత్ రాజ్ దివ్యాంగులతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన టివిపిఎస్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, అన్ని విధాలుగా దివ్యాంగులకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టీవీపిఎస్ దివ్యాంగుల రక్షణకై ముద్రించిన పోస్టర్ ను ఎస్పీ రోహిత్ రాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజేఏసీ జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు, టీవీపీఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, శైలజ, రఫీ, చాంద్ పాషా, కరుణాకర్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పదోన్నతులు పొందిన పలువురికి సన్మానం



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జనవరి.09/ అక్షరం న్యూస్‌బీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నందు జూనియర్ సహాయకులు పని చేసి సీనియర్ సహాయకులుగా పదోన్నతులు పొంది వెళ్లిన మరియు ఎన్. హెచ్. ఎమ్ వర్కర్ గా పదవి విరమణ పొందిన లక్ష్మిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.జె.వి.ఎల్ శిరీష ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డా. సుకృత డిప్యూటీ డిఎం. హెచ్. ఓ ,మరియు పోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరిపురంలో అయోధ్య రామమయం



ఓదెల/ పెద్దపల్లి జనవరి 09

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి మంగళవారం అయోధ్య రామయ్య అక్షింతలు గడపగడపకు అందించిన సర్పంచ్ గుండేటి మధు యాదవ్ ఈ కార్యక్రమంలో అమ్ముల బిక్షపతి రాజు గుండేటి మహేందర్ వార్డు సభ్యులు గంధం పద్మ శ్రీనివాస్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## సహకార సంఘాల పాలకవర్గాలు, సిబ్బంది అవగాహనతో పని చేయాలి కొత్వాల



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జనవరి.09/ అక్షరం న్యూస్

సహకార సంఘాల పాలకవర్గాలు, సిబ్బంది అవగాహనతో పని చేసినప్పుడే సంఘాల అభివృద్ధి జరుగుతుందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఖమ్మంలోని కేంద్ర సహకార బ్యాంకు డిసిసిబి ప్రధాన కార్యాలయంలో ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు పి.ఎ. సీఎస్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జాతీయ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంకు నాబార్డ్ సౌజన్యంతో, టీఎస్. సీఓ. ఓబీ సహకార శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ టి.విజయశంకర్, సిహెచ్. వి. సుబ్బారావు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి పాలకవర్గ సభ్యులతో పాటు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. డిసిసిబి ద్వారా మరిన్నిసార్లు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం హైదరాబాద్ నుండి అవగాహనా కార్యక్రమం నిర్వహించడానికి విచ్చేసిన ఫ్యాకల్టీని కొత్వాల సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సి.ఈ.ఓ అబిద్ ఉర్ రెహ్మాన్, వివిధ సొసైటీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో రైతు ప్రతినిధుల కలిసి సమావేశం..



ఖమ్మం/ తల్లాడ జనవరి 9 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు తో రైతు ప్రతినిధుల సమావేశం.. ప్రధానంగా రైతు బంధు అమలు, ధరణి పోర్టల్ సమస్యలు, రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్, రుణమాఫీ, కౌలు రైతులకు పెట్టుబడి సాయం, కల్తీ విత్తనాలు, ఎరువులను ఏ విధంగా అరికట్టాలి, సేంద్రియ ఎరువులు, బహుళ అంతస్తుల వ్యవసాయ పద్ధతులు, డ్రిప్, చిరు ధాన్యాల సాగు తో పాటు ప్రాసెసింగ్, మామిడి తదితర పండ్ల ప్రాసెసింగ్, మద్దతుధరలు, ఆయిల్ పామ్ సాగు-ప్రాసెసింగ్, శీతల గిడ్డంగులు ఏర్పాటు, తదితర అంశాల గురించి వివిధ కోణాలలో చర్చించుటము జరిగింది%ౌ%జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి, ఖమ్మం జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, తెలంగాణ కిసాన్ సెల్ అధ్యక్షులు అవినాష్ రెడ్డి, భూముల సమస్యలపై న్యాయ సలహాదారు ప్రొఫెసర్ సునీల్, చేతన సొసైటీ అధ్యక్షులు ప్రొఫెసర్ డి. నరసింహ రెడ్డి, రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై. వెంకటేశ్వర రావు, వ్యవసాయ శాస్త్రవేత్త ఆల్లస్ జానయ్య ఈ సమావేశంలో పాల్గొని ఈ అంశాలపై చర్చించారు. భూసార పరీక్షలు ఆధారంగా పంటల సాగు మీద దృష్టి సారించడం ద్వారా రసాయన ఎరువులు వాడకం గణనీయంగా తగ్గే అవకాశముంది. పర్యవసానం గా భూసార పరిరక్షణ కు అవసరం అయిన రీతిలో నేల భౌతిక ,రసాయన గుణాలు మెరుగు పడుతుంది అని రైతులు వారి అనుభవాలను మంత్రికి వివరించారు.మల్టీ లేయర్ క్రాపింగ్ ద్వారా ఒక స్థిరమైన ఆదాయం సంవత్సరం పొడవునా లభించే అవకాశం ఉందని, ఆ పద్దతులను ప్రవేశ పెట్టాలని మంత్రి ని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రాలు భూసార పరీక్షలు, బహుళ అంతస్తుల వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు అవగాహన తో పాటు ఆచరించటం లో భాగస్వామ్యం అందుకునేలా చేయటం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని మంత్రి కి తెలియచేశారు

## కాళేశ్వరం ప్రాజెక్టు ఎన్టిపిసిలోని కార్యాలయాలపై విజిలెన్స్ దాడి

**ఏకకాలంలో కొనసాగిస్తున్న సోదాలు**



జ్యోతి నగర్ జనవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతి ఆరోపణలపై రామగుండం ఎన్టిపిసి లో గల మూడు కాళేశ్వరం ప్రాజెక్ట్ కార్యాలయాలపై మంగళవారం స్టేట్ విజిలెన్స్ అధికారుల బృందం విడివిడిగా దాడులు నిర్వహించారు. విజిలెన్స్ డిఎస్పి కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆఫీసులో ఉన్న ఫైల్స్ కంప్యూటర్ సిస్టమ్స్ పరిశీలించారు. మంగళవారం మధ్యాహ్నం నుండి రామగుండం లోపల మూడు కార్యాలయాలతో పాటు, మేడిగడ్డ, మహాదేవపూర్, కరీంనగర్ ఎల్ఎండి, వరంగల్ చింతగట్టు, హైదరాబాద్ జలవిహార్ లో గల కార్యాలయాలపై విజిలెన్స్ అధికారులు విడివిడిగా టీములు ఏర్పాటు అయ్యి ఏకకాలంలో తనిఖీలు కొనసాగిస్తున్నామని డిఎస్పి కమలాకర్ రెడ్డి అన్నారు, రామగుండం ఎన్టిపిసి లో కృష్ణానగర్ కాలనీ లో గల ఇంజనీరింగ్ చీఫ్. (ఈ ఎన్ సి) కార్యాలయం,మేడిపల్లి రోడ్డులో గల సూపరిండెంట్ ఇంజనీర్ కార్యాలయం( ఎస్ ఈ) ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు లో గల క్వాలిటీ సర్కిల్ కార్యాలయాల్లో ఏ ఎస్ పి బాలకోటి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ఫైళ్లను తనిఖీ చేస్తున్నట్లు విజిలెన్స్ డిఎస్పి కమలాకర్ రెడ్డి తెలిపారు, తనిఖీల్లో ముఖ్యమైన ఫైల్లు కంప్యూటర్ హార్డ్ డిస్కులు స్వాధీనం చేసుకుంటామని అన్నారు కాగా ఎన్ టి పి సి లో గల కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మూడు ప్రధాన కార్యాలయాలు మేడిగడ్డ, కాళేశ్వరం అన్నారం సుందిళ్ల ఎల్లంపల్లి మేడారం ప్రాజెక్టు,డ్యాముల నిర్మాణం చేపట్టి నిర్వహణ కొనసాగిస్తున్నాయి, ఇటీవల మెడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగిపోవడంతో ప్రాజెక్టు వివాదం రోజురోజుకు తీవ్ర స్థాయికి చేరుకుంటుంది

## గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 9(అక్షరం న్యూస్):



గుండెపోటుతో టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన గోంగల్ల యుగంధర్ (36) ఎనిమిదవ బెటాలియన్ టి ఎస్ ఎస్ పి కానిస్టేబుల్ గా హైదరాబాదులో పనిచేస్తున్నాడు. ఈనెల 6 వ తేదీన సెలవు నిమిత్తం స్వగ్రామానికి వచ్చిన యుగంధర్, సోమవారం చాతిలో తీవ్రనొప్పి వస్తుందని తండ్రి మల్లయ్యకు తెలిపాడు. కాగా మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించినట్లు తండ్రి మల్లయ్య ఫిర్యాదు లో పేర్కొన్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

## నాంపల్లిలో అయోధ్య రాములోరి అక్షింతల వితరణ...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 09 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామంలోని గడప గడపకూ మంగళవారం శ్రీ అయోధ్య రాములోరి పవిత్ర అక్షింతలను స్థానిక డాక్టర్ వాసాల శ్రీనివాస్. అధ్వర్యంలో వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు 500 సంవత్సరాల తర్వాత శ్రీరాముడు జన్మించిన అయోధ్య లో భవ్య రామ మందిర%శీ% జనవరి 22 తేదీన అయోధ్య రామ మందిర్ తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో భాగంగా స్థానిక హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలతో నాంపల్లి గ్రామంలో అయోధ్య నుంచి వచ్చిన పవిత్ర అక్షింతలు, శ్రీరాముని ఛాయాచిత్రం గడపగడపకూ అక్షింతలను వితరణ చేయడం జరిగింది.

## స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా కొత్వాల



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జనవరి.09/ అక్షరం న్యూస్‌బీ పాల్వంచ మున్సిపాలిటీలో పారిశుద్యం, పరిశుభ్రతకై నిరంతరం పరిశ్రమిస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మున్సిపల్ స్వచ్ఛ ఆటో కార్మికులు విధులను బహిష్కరించిన సందర్భంగా కొత్వాల అక్కడకు వెళ్ళి మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. మున్సిపల్ కమీషనర్ స్వామి తో ఫోన్ లో మాట్లాడారు. కార్మికులకు నేరుగా మున్సిపాలిటీ ద్వారానే జీతాలు ఇవ్వాలన్నారు. వారికీ గుర్తింపు కార్డులు పంపిణి చేసి, డంపింగ్ యార్డులకు రహదారి సౌకర్యం కల్పించాలన్నారు. స్వచ్ఛ ఆటో కార్మికుల జీతాల విషయమై త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆటో కార్మికుల యూనియన్ నాయకులు వై.మల్లిఖార్జున్, కె. ప్రవీణ్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, సిపిఎం నాయకులు దొడ్డా రవి, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, వజ్జల రాము, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు సరైన పత్రాలు లేకపోతే కేసులు నమోదు చేస్తాం సిఐ జగదీష్



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 09(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పలు గ్రామాలలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ పొత్కపల్లి ఎస్సై ఎం శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాలను అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సరైన పత్రాలు మరియు నంబర్ ప్లేటు లేని వాహనాలకు 45 ఇ-చలాన్స్, 07 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై , ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేశామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు , లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ జగదీశ్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వికసితం..వివరణాత్మకం..

- కేంద్ర పథకాలను వివరిస్తూ%ొా%. సామాన్యులకు సైతం అవగాహన కల్పిస్తూ..
- వికసిత భారత సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించిన బండి సంజయ్ కుమార్.
- పేదల కష్టాలను దూరం చేస్తున్న సర్కార్ మోదీదేనని వెల్లడి.
- స్వీయ అనుభవాలను వివరించిన సంజయ్.
- కేంద్ర సంక్షేమాలవల్ల కలుగుతున్న ప్రయోజనాలను వివరించిన అధికారులు.
- "మీకు ఉపాధి హామీ పథకం కింద ఎన్ని పైసలిస్తున్నారు? పైసలన్నీ సకాలంలో వస్తున్నాయా?.
- ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఎంత మందికి వచ్చాయి? రేషన్ బియ్యం ఎంతమందికి వస్తున్నాయి? వాటికి డబ్బులెవరు చెల్లిస్తున్నారో మీకు తెలుసా?.
- మీలో ఎవరైనా ఆయుష్మాన్ భారత్ పథకం కింద కార్డు తీసుకుని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ట్రీట్ మెంట్ తీసుకున్నారా?.
- మీరు పొలాల్లో వాడే యూరియా బస్తా వాస్తవ ధర ఎంత? మీరు చెల్లించేది ఎంత? మిగిలిన సబ్సిడీ అంతా ఎవరు భరిస్తున్నారో తెలుసా?.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 09 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని వెంకటంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర"లో పాల్గొన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆ గ్రామస్తులను ఉద్దేశించి అడిగిన ప్రశ్నలివి%ొా% తద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఏ మేరకు అవగాహన ఉంది? ఎంత మంది ఆ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారనే అంశంపై ఆరా తీశారు.

బండి సంజయ్ తోపాటు ఈ కార్యక్రమానికి బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు సహా జిల్లాకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు, బ్యాంకు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అధికారులు ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ%ొా% "కేంద్రమే ఉచితంగా పేదలకు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద రేషన్ బియ్యం అందిస్తోంది. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తోంది. ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని కల్పిస్తోంది. ఇవిగాకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా%ొా% కేంద్రమే ఇది అమలు చేస్తోందనే విషయం గాని, ఆయా పథకాలపై సరైన అవగాహన కానీ ప్రజలకు అంతగా తెలియడం లేదు. దీనికి కారణం వారికి పూర్తిగా అర్ధమయ్యేలా చెప్పకపోవడమే."అని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. ఇకపై ప్రజలకు అర్ధమయ్యే భాషలో వాళ్లకు అవగాహన కల్పించడంతోపాటు కేంద్రం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై మారుమూల గ్రామాల్లోని ప్రజలకు సైతం అవగాహన కల్పించడంతోపాటు ఆయా పథకాలకు అర్హులైన వారిని గుర్తించేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరిట గ్రామ గ్రామాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంజయ్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ%ొా%"ఇక్కడున్న వాళ్లలో ఎవరైనా కట్ట (జాతీయ ఉపాధి హామీ పథకం) పనికి పోతున్నారా? ఆ పైసలన్నీ ఎవరిస్తున్నారో మీకు తెలుసా? మీలో ఎవరికైనా జీరో బ్యాలెన్స్ తో బ్యాంక్ అకౌంట్లు ఉన్నాయా? ఆ అకౌంట్లన్నీ ఎవరు తీయించారో తెలుసా? "అని ఆరా తీశారు. డిజిటల్ పేమెంట్ గురించి తన అనుభవాన్ని తెలియజేశారు. "మొన్నామధ్య దారిలో వెళుతుంటే రోడ్డుపై కంకుల కాల్చుతున్న ఆమె కన్పించింది. వెహికల్ ఆపి మొక్క కంకులు తీసుకున్నా%ొా% పైసలివ్వబోతుంటే.. "సార్ ఫోన్ పే చేయండి" అని ఆ మహిళ చెప్పడంతో ఆశ్చర్యపోయా. ఆమెకు పెద్దగా చదువు రాదు.. అయినా డిజిటల్ ద్వారా లావాదేవీలు జరుపుతోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఈరోజు సామాన్యులు కూడా నగదుతో పనిలేకుండా డిజిటల్ లావాదేవీలు జరపగలుగుతున్నారు."అని వివరించారు.

కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం రూపాయి విడుదల చేస్తే లబ్దిదారుడి చేతికి వచ్చే సరికి 15 పైసలే అందేవని, మిగిలిన పైసలన్నీ మధ్య దళారుల జేబుల్లోకి వెళ్లేవన్నారు. ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధే ఈ విషయాన్ని స్వయంగా చెప్పిన విషయాన్ని బండి సంజయ్ గుర్తు చేశారు. "మోదీ తీసుకున్న విప్లవాత్మక చర్యలవల్ల ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం ఇచ్చే ప్రతి పైసా నేరుగా లబ్దిదారుడి ఖాతాలోకి వెళుతోంది. దళారుల ప్రమేయం లేకుండా రూపాయికి రూపాయి లబ్దిదారుల జేబుల్లోకి వెళుతోంది"అని చెప్పారు.

ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వం రైతులకు చేస్తున్న ప్రయోజనాలను వివరించారు. "యూరియా బస్తా అసలు రేటు ఎంతో తెలుసు కదా? 2 వేల 274 రూపాయలు. మీరు చెల్లించేది రూ.274 లు మాత్రమే. మిగిలిన పైసలన్నీ ఎవరు భరిస్తున్నారో తెలుసా?... మోదీ ప్రభుత్వమే చెల్లిస్తోంది. అంటే ఒక్క ఎకరానికి 3 బస్తాలు వాడితే.. యూరియా ద్వారానే రూ. 6 వేలు సబ్సిడీ పొందుతున్నారు. అట్లాగే డీఏపీ అసలు ధర రూ. 2,324 లు. మీరు చెల్లించేది రూ.1200లు మాత్రమే. మిగిలిన 11 వందలకుపైగా సొమ్మును మోదీ ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఎకరానికి రెండు బస్తాలు వాడితే రూ.2,200 లకుపైగా సొమ్మును మోదీ ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో చెల్లిస్తోంది. ఈ లెక్కన యూరియా, డీఏపీ పేరుతో ఎకరానికి 8 వేల సబ్సిడీ ఇస్తోంది. ఇది గాకుండా కిసాన్ సమ్మాన్ నిధి కింద ఎకరానికి రూ. 6 వేల నగదు మీ అకౌంట్లో మోదీ ప్రభుత్వం వేస్తోంది. అట్లాగే 2014లో రైతుకు చెల్లించే కనీస మద్దతు ధర ఎంత? రూ.1300లు%ొా% ఇప్పుడు ఎంత ఇస్తున్నారు. రూ.2214లు చెల్లిస్తున్నారు. అంటే దాదాపుగా కనీస మద్దతు ధర రెట్టింపు అయ్యింది. దీనిని బట్టి రైతులకు న్యాయం చేస్తున్నదెవరో మీరే ఆలోచించండి%ొా%"అంటూ మోదీ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు యత్నించారు.

గ్యాస్ కనెక్షన్ల అంశం వచ్చే సరికి బండి సంజయ్ చిన్నప్పుడు తన అనుభవాలను, తన మాతృమూర్తి, సోదరి పడ్డ కష్టాలను గుర్తు చేసుకున్నారు%ొా% "నా చిన్నప్పుడు మా అక్కతో కలిసి పెండ (పేడ) తీసుకొచ్చి గోడకు కొట్టి పిడకలు తయారు చేసే వాళ్లం. ఆ పిడకలు ఎండిన తరువాత వాటిని పొయ్యిలో పెట్టి వెలిగించి వంట చేసే వాళ్లం. ఆ సమయంలో వచ్చే పొగ కష్టాలతో మా అమ్మ పడే బాధలను స్వయంగా చూసిన. ప్రధాని మోదీగారు మహిళలు పడుతున్న వంటింటి కష్టాలను తొలగించేందుకే ఉజ్వల పేరుతో ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించి ఆదుకుంటున్నరు."అని స్మరించుకున్నారు.

"ఒకనాడు పేదలంతా చెంబు పట్టుకుని ఆరు బయట మల విసర్జన చేసేవాళ్లని, ముఖ్యంగా మహిళలు ఈ విషయంలో పడుతున్న బాధలను తెలుసుకున్న తరువాత మోదీ ఇంటింటికీ మరుగుదొడ్లు కట్టించి వారి ఆత్మగౌరవాన్ని కాపాడారు."అని పేర్కొన్నారు. పనుల్లేకుండా పస్తులుండే పని లేకుండా గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత మోదీదేనన్నారు. గ్రామాల్లోని పేదలెవరూ పనులు లేకుండా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఉపాధి హామీ పథకం కింద పేదలందరికీ వంద రోజుల పని కల్పిస్తూ ఆదుకుంటున్న ఘనత మోదీదేనన్నారు.

'రోగమొస్తే ఎవరూ చనిపోకూడదనే ఉద్దేశంతో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టి కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం చేరి రూ.5 లక్షల వరకు ఉచితంగా ట్రీట్ మెంట్ చేసుకునే అవకాశాన్ని మోదీ ప్రభుత్వం కల్పించారు. అట్లాగే పేద గర్భిణీలు, వారికి పుట్టే శిశువులకు పోషకాహారం లోపం ఉండకూడదనే ఉద్దేశంతో పాలు, గుడ్డుసహా పోషకాహారాన్ని అందిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానిదే. పేదలెవరూ ఇండ్లు లేకుండా ఉండకూడదనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు కట్టించిన మహానుభావుడు మోదీ. కానీ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇవ్వకుండా నిధులు దారి మళ్లించింది. "అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయా పథకాలకు ఎవరెవరు అర్హులు? ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలనే అంశంపై గ్రామస్థులకు అవగాహన కల్పించేందుకు యత్నించారు. ఫిబ్రవరి 1, 2019లోపు దరఖాస్తు చేసుకున్నవాళ్లంతా పీఎం కిసాన్ సమ్మాన్ నిధికి ఎవరు అర్హులేనని పేర్కొన్నారు.

'పీఎం విశ్వకర్మ యోజన కింద దరఖాస్తు చేసుకున్న వారికి అందజేసే పనిముట్ల వినియోగంపై వారం రోజుల ట్రైనింగ్ ఇస్తాం. ఈ స్కీంలో భాగంగా బ్యాంకు నుండి 5 శాతం వడ్డీకే రూ.లక్ష రుణం ఇస్తామని, 18 నెలల్లో ఆ మొత్తాన్ని చెల్లిస్తే%ొా% మరో రూ. 2 లక్షల రుణం ఇస్తామని. ఈ స్కీంను కుల వృత్తుల వారు వినియోగించుకోవాలని' అధికారులు తెలిపారు.

రైతులు డ్రోన్లను వినియోగించుకుని సాగు ఏ విధంగా చేయాలనే అంశంపై వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నానో యూరియా బాటిల్ ను చూపిస్తూ%ొా% "ఈ బాటిల్ ధర రూ.225లు. డ్రోన్ ద్వారా వీటిని నేరుగా ఆకులు లేదా పైర్లపై చల్లవచ్చు. తద్వారా భూమిపై యూరియా పడే అవకాశం తక్కువ. భూమి, నీరు కలుషితం అయ్యే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. డ్రోన్ ధర రూ.50 వేలు ఉంటుంది. డ్రోన్ ద్వారా 6 నిమిషాల్లో ఒక్క ఎకరానికి నానో యూరియా చల్లవచ్చు. దీనిపై ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. డ్రోన్ కొనలేని రైతులు%ొా% దీనిని అద్దెకు తీసుకునే అవకాశముంది. ఒక్క ఎకరానికి రూ.500లు చెల్లించాలి. అట్లా కాకుండా గ్రామంలోని రైతులంతా గ్రూపులుగా ఏర్పడి డ్రోన్లు కొనుగోలు చేయడంవల్ల నగదు భారం ఉండదు."అని పేర్కొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుందాం...

- ఐక్యంగా పని చేద్దాం..పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుందాం...
- తెలంగాణ సమగ్రాభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం...
- ప్రజా తీర్పును గౌరవిద్దాం...ఎంపీ ఎన్నికలలో సత్తా చాటుదాం..
- ఖమ్మం పార్లమెంటు స్థాయి సమీక్షా సమావేశంలో బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం/ తల్లాడ జనవరి 9 (అక్షరంన్యూస్)

హైదరాబాద్, గడచిన శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాం.. గత పదేండ్లలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు వేసిందనీ, అందుకు కేసిఆర్ నాయకత్వమే కారణమని బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత,

ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాదు తెలంగాణ భవన్ లో జరిగిన ఖమ్మం పార్లమెంట్ స్థాయి సమీక్ష సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరల సమావేశం లో ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముఖ్య నాయకత్వం వేదిక మీద ఉన్న పెద్దలు అందరం పార్లమెంటరీ స్థాయి పార్టీ సమీక్ష చేసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా గత పదేండ్ల నుండి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ఎప్పుడూ లేని విధంగా భారత దేశంలో నే తెలంగాణ పటాన్ని, సంక్షేమాన్ని, అభివృద్ధిని ని ముందుకు తీసుకుపోయిన మా నాయకుడు కెసిఆర్ మాత్రమే నని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఎంపీ నామ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మా నాయకుడు కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం తో పాటుగా ఖమ్మం జిల్లాలో లో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. ఒక తెలంగాణ రైతు బిడ్డగా తెలంగాణ కష్టాలు కళ్లారా చూసినటువాడిని, గతంలో సాగు నీరు, తాగు నీరు లేక పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందక, విద్యుత్ సరిగా లేక, ఎరువులు అందక ఇలా ఎన్నో రకాల సమస్యలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు చూసినట్లు నామ తెలిపారు. కానీ గత పది సం లో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా కెసిఆర్ అభివృద్ధి చేసారన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వాన్ని మేము ఒకటే అడుగుతున్నాం.. మీరు మానిఫెస్టోలో పేర్కొన్న గ్యారంటీలు గురించి మీకు మీరే ఉలిక్కిపడుతున్నారు... 30, 40 రోజులు కాలేదు అప్పుడే మమ్మల్ని అడుగుతున్నారు అనే మాటలు మీ మంత్రులు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ను విమర్శించారు. మీరు చెప్పిందే కదా పెన్షన్ తీసుకోవొద్దు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో కి రాగానే డిసెంబర్ 9 నుండి పెంచిన పెన్షన్ నాలుగు ఇస్తామన్నారు. అలాగే రైతు భరోసా కింద పది వేలు కాదు పదిహేను వేలు ఇస్తాము అన్నది మీరు.. అదే మేము గుర్తు చేస్తే మీరు ఉలిక్కి పడుతున్నారెందుకు అని నామ ప్రశ్నించారు. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రజలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.

## సమిష్టిగా పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాదిద్దాం...

అతి త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయిని, పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ కూడా వచ్చే అవకాశం వున్నదని అందుకే పార్లమెంట్ ఎన్నికల వరకు అప్లికేషన్స్ అనే మాట చెబుతూ కాలం వెళ్లదీస్తూ తీరా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది అన్ని అడ్డు చెప్పి తప్పించుకునేలా కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని ఎంపీ నామ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల్ని ఒకటే కోరుతున్నా.. వారు చెప్పిన మాటల్ని పార్లమెంట్ ఎన్నికలకు ముందే ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు. దేశంలో ఎక్కువ కాలం బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలే పాలించాయని, వారి పాలనలో తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత అటు లోక్ సభ, రాజ్యసభలో బిఆర్ఎస్ ఎంపీలు మాత్రమే తెలంగాణ సమస్యలు, రావాల్సిని నిధులు గురించి గళమెత్తిన్నారని పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఉభయ సభల్లో అత్యధిక ప్రశ్నలు వేసింది బి.ఆర్.ఎస్ ఎంపీలు మాత్రమే అన్నారు. ప్రతి సమస్యను పార్లమెంట్ లో లేవనెత్తిన ఘనత బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులది అన్నారు. కేంద్రం లో ఒకరు అధికారంలో వున్నారు, మరొకరు ప్రతిపక్ష నాయకులు గా వున్నారు ఈ రెండు పార్టీలు ఏ రోజు కూడా తెలంగాణ సమస్యలు గురించి పట్టించుకోలేదన్నారు. అందుకే తెలంగాణ ప్రజల్ని కోరుకునేది ఏంటంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ గొంతు పార్లమెంట్ లో వినిపించాలన్నా, తెలంగాణ సమస్యలు గురించి పోరాడాలన్నా తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ తరుపున ఎవరు నిలబడినా ఆ ఎంపీలు లను అత్యధిక మెజారిటీ లో గెలిపించాలన్నారు.

గత ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించడమే కాకుండా స్థానిక సంస్థ అన్ని ఎన్నికల్లో పెద్ద ఎత్తున్న బిఆర్ఎస్ పార్టీని గెలిపించారని, అదే విధంగా రాబోయే సమయంలో బిఆర్ఎస్ పార్టీ ని ఆశ్వీరదించాలని నామ పిలుపునిచ్చారు.

ఈ విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు, బానోత్ మదన్ లాల్, కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ చైర్మన్ నాగభూషణం ,ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మాజీ చైర్మన్లు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగతో ముగ్గుల పోటీలు చేపట్టిన అటవీ అభివృద్ధి సంస్థ

- పండుగకు పర్యావరణానికి ఎంతో అనుబంధం ఉంది
- డివిజనల్ మేనేజర్ శ్రీ శ్రావణి



మంచిర్యాలబ్యూరో,జనవరి9, (అక్షరం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టి.ఎస్.ఎఫ్.డి.సి) ఆధ్వర్యంలో జిల్లాలోని జైపూర్ గల ముదిగుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆ క్రమంలో చూస్తే.. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పర్యావరణం -సంక్రాంతి సాంప్రదాయం అనే అంశం తో పాఠశాల విద్యార్థులకు ఆ ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఆ సందర్భంగా విద్యార్థుల వేసిన ముగ్గులు ఎంత గానో అలరించాయి.ఆ కార్యక్రమానికి విచ్చేసిన డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి మాట్లాడుతూ..సంక్రాంతి పండుగకు పర్యావరణానికి ఎంతో అనుబంధం ఉందన్నారు.ప్రతి ఒక్కరూ పర్యావరణంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి తో పాటు ముదిగుంట సర్పంచ్ దుగుట జ్యోతి,పాఠశాల ఉపాధ్యాయినిలు బి.విజయదుర్గ,పి.శ్రీలతలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.ఆ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ లు జి.సురేష్ కుమార్,ఇ.లక్ష్మణ్,ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు పవన్,ఫీల్డ్ అసిస్టెంట్లు,వాచర్ లు శ్రీనివాస్,రాజేష్,శంకర్,సాయి కిరణ్,మొండి,షాహిద్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## సిఏ ఫలితాలలో సత్తాచాటిన మందమర్రి నవ్య శ్రీ

### యువతి కుటుంబ సభ్యుల్లో ఆనందం-అభినందనలు



మంచిర్యాలబ్యూరో,జనవరి9,(అక్షరం న్యూస్): ఇటీవల కాలంలో విడుదలైన సిఏ చార్టెడ్ ఎకౌంటు ఫలితాలలో మంచిర్యాల జిల్లాలోని మందమర్రికి చెందిన నవ్య శ్రీ అనే యువతి గొప్ప ప్రతిభతో ఆమె సత్తా చాటుకుంది.ఆ క్రమంలో చూస్తే..మరిన్ని పూర్తి వివరాల్లోకి వెళితే..సింగరేణి కార్మికుడు కాబడిన వీరవేణి రాజయ్య-మంగ అనే దంపతుల కూతురు కాబడిన నవ్య శ్రీ సీఏలో అత్యంత ప్రతిభ కనబర్చి ఆ యువతి చక్కగా ఉత్తీర్ణత సాధించింది.అయితే మందమర్రి పట్టణంలోని కార్మెల్ హైస్కూల్ నందు చిన్ననాటి విద్యను అభ్యసించడంతో పాటు హైదరాబాదులో ఇంటర్ పూర్తి చేసి,సిఏ గ్రూప్ వన్ లో విజయం సాధించి సిఏ గ్రూప్ టు లో స్వల్ప మార్కులతో అవకాశం పోయింది.దాంతో మరల పట్టుదల ఇంకా అకుంఠిత దీక్షతో నిర్విరామంగా కఠోర ప్రయత్నం చేసి సిఏ గ్రూప్-2లో కూడా మళ్ళీ అధిక మార్కులతో చార్టెడ్ అకౌంట్ గా ఉత్తీర్ణత సాధించింది.దాంతో మందమర్రి పట్టణంతోపాటు సింగరేణి కోల్బెల్ టు ప్రాంతానికి సైతం మంచి పేరు తీసుకొచ్చిన ఆ నవ్య శ్రీ యువతికి ఆమె కుటుంబ సభ్యులు,పట్టణ ప్రజలు,స్నేహితులు అభినందనలు తెలిపారు.

## మారు మోగిన శివనామ స్మరణం

### వైభవంగా తృతీయ వార్షికోత్సవ మహోత్సవం అన్నదానం



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 9: మండల కేంద్రంలో గల శ్రీ మహాదేవ స్వామి ఆలయ ప్రాంగణంలో తృతీయ మహోత్సవ సందర్భంగా శివ నామం స్మరణతో మారుమోగింది.. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ పుణ్య వచనం మండదీపారాధన.. మహాదేవ స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు దీనితో ఆలయం లో భక్తులతో కిటకిటలాడింది.. ఈ సందర్భంగా ప్రజలకు భక్తులకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు,పాలకుర్తి దేవస్థానం అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు స్థానిక పూజారి పిం డిపోలుశ్రీనివాస్ శర్మ, ఆర్య వైశ్య సంఘం నాయకులు ఓరుగంటి శంకర్ లింగం గుప్త, పోకల లింగయ్య.. సోమేశ్వర్.. సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి... ప్రముఖ వ్యాపారవేత్త కూరెళ్ళకుమార్ గుప్తా దంపతులువిజయ్ కుమార్ దంపతులు,బచ్చు చిరంజీవిలు,లగిశెట్టి లింగయ్య,రాజేశ్వర్,రమ, జ్యోతి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన గాజుల గలగల



రాజన్న సిరిసిల్ల జిల్లా/ గంభీరావుపేట/జనవరి9 (అక్షరం న్యూస్)

ప్రతి గ్రామాల్లో సంక్రాంతి ముందు మూడ నమ్మకంతో ఒక్క కొడుకు ఉన్నవారు గాజులు వేసుకోవాలని సామాజిక మాధ్యమలో ప్రచారం జోరు అందుకుంది ఒక్క కొడుకు ఉన్న స్త్రీ కి ఇద్దరు కొడుకులు ఉన్నవారి వద్ద వాయినంగా డబ్బులు తీసుకొని గాజులు వేసుకుంటున్నారు సంక్రాంతి తరువాత తీసివేయాలని దీనితో ప్రతి గాజుల షాపుల్లో సందడి నెలకొన్నది కానీ దీనిపై వేద పండితులు స్పందిస్తూ ఇలాంటి ఆచారాలు లేవని ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని వివరిస్తున్నారు

## కొత్తకాపు శివసేన రెడ్డికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి చిదురాల సురేష్



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 9 (అక్షరం న్యూస్): రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనా రెడ్డి కి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి చిదురాల సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ నిరంకుశ పాలన పై విసిగి పోయిన రాష్ట్ర యువతకి అండగా అనేక ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు.నేటి యువత రాబోయే రోజుల్లో రాజకీయాల్లోకి రావాలనుకున్న నేపథ్యంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి కి ఎమ్మెల్సీ ఇవ్వడం వలన యువత కు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కి అవకాశం కల్పించడం ,119 అసెంబ్లీ నియోజకవర్గల్లో ఉన్న యువత కి భరోసా గా నిలుస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో శివసేనారెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వెల్లడించారు.

## టిటియు యూనియన్ క్యాలెండర్స్ ఆవిష్కరించిన డీఈఓ రాజు




**మద్నూర్ / జనవరి 09(అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** కామారెడ్డి జిల్లా టి టి యు యూనియన్ క్యాలండర్స్ జిల్లా విద్య అధికారి రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. టి.టి.యు.యూనియన్ జిల్లా అధ్యక్షుడు ముజీభోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంబ్లె గోపాల్, మహిళా ప్రతినిధి షహెద పర్వీన్, జుక్కల్ మండల అధ్యక్షులు కాంబ్లె సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఉమర్ ఆధ్వర్యంలో క్యాలెండర్స్ ఆవిష్కరించి ముస్లిం మహిళా మొదటి ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా బేగం జయంతి లో పాల్గొన్నారు. జిల్లా విద్య అధికారి రాజు మాట్లాడుతూ దేశంలోనే మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలుగా షేక్ పాతిమ బేగం విధులు నిర్వహించి పేద, బడుగు, బలహీన వర్గాలు, ముస్లిం విద్యార్థులకు విద్యను అందించి విద్యార్థుల యొక్క భవిష్యత్తు, విద్య ద్వారా ఒక మంచి మార్గం వైపు వెళ్ళేటట్లు దారి చూపెట్టి విద్య జ్ఞానం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు హన్మంత్, రవి జాదవ్, జె. హన్మంత్ రెడ్డి, సయ్యద్ కలిం, అబ్దుల్ రజాక్, గఫుర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకులు, పూలతో కళాకృతులు



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి-9 (అక్షరం న్యూస్):** ప్రముఖ బాల సాహితీ వేత్త కళాభారతి డా॥ఎ కందేపి రాణి ప్రసాద్ కు 2023 వ సంవత్సరంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం లభించింది. చెట్లకు సంబంధించిన తీగలు, పూలు, కొమ్మలు, ఆకులు, పూమొగ్గలు, కాండం, బెరడు, వేర్లు, వంటి అన్ని రకాల పచ్చి మరియు ఎండు వాటితో 700 లకు పైగా చిత్రాలు తయారు చేసి నందుకు గాను రాణి ప్రసాద్ కు ఈ రికార్డు లభించింది. చెట్ల కొమ్మలు, రెమ్మలతో అనేక జంతువులను తయారు చేసి వాటిని 'మృగయాపురి' పుస్తకంగా తీసుకువచ్చారు. వాటిని ఎలా తయారు చేసుకోవాలో కరోనా సమయంలో వ్యాసాలు రాసి నందుకు ఖాళీగా ఉన్న తల్లీ పిల్లలకు చైతన్యం కలిగించినందుకు ఈ రికార్డును ప్రదానం చేశారు. ఇంతకు పూర్వం రాణీప్రసాద్ 8 జాతీయ, అంతర్జాతీయ రికార్డులను పొందారు. ఆసుపత్రి వ్యర్థాలతో టీచింగ్ ఎయిడ్స్ ను తయారు చేసినందుకు, మెడికల్ రంగోలీ తయారు వేసినందుకు, మానవ శరీర అవయవాలకు పొడుపు కథలు రాసినందుకుగాను, సృజనాత్మక కళాకృతులు చేసినందుకు గాను పలురికార్పులను సొంతం చేసుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ను హైదరాబాద్ నుంచి రికార్పు పొందినందుకు అభినందనలు తెలిపారు.

## ఎంపీడీవో శ్రీదేవికి వినతిపత్రం అందించిన పంచాయతీ సిబ్బంది..



**ఖమ్మం/తల్లాడ జనవరి 9 (అక్షరం న్యూస్):** తల్లాడ మండలంలో వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ వర్కర్ల సమస్యల పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బంది ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవికి వినతి పత్రం అందించారు. పెండింగ్ జీతాలు, ట్రాక్టర్ తోలే వారికి లైసెన్స్, ఇన్సూరెన్స్, ఐడి కార్డులు ఇవ్వలని గ్రామపంచాయతీ కార్మికులందరూ వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎంపీడీవో శ్రీదేవి సమస్యలకు పరిష్కరించేందుకు సానుకూలంగా ఉన్నారని సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు శివ, ప్రధాన కార్యదర్శి రాజా, గౌరవ సలహాదారుగా ఇమ్మడి రామకృష్ణ, బొగ్గుల కృష్ణారెడ్డి, మురళి, వెంకటేశ్వర్లు, మహేష్, నగేష్,వీరయ్య,, దేవదానం, నవీను సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కపర్ధి శర్మ సహకారంతో మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాచకులకు బట్టల వితరణ...!




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 09 (అక్షరం న్యూస్):** వివరాల్లోకి వెళితే జమ్మికుంట గ్రామానికి చెందిన మండలేముల కపర్ధిశర్మ అయ్యగారు (పూజారి) సేవాభావం నరనరాన జీర్ణించుకున్న ఈయన రాజన్న గుడి ముందు యాచకులకు, బీదలకు దాదాపు ?.25,000/- రూపాయల విలువగల బట్టలను మన చారిటబుల్ ట్రస్ట్ కు అందజేయగా ఆ బట్టలను యాచకులకు, అనాథలకు అందించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు చాలా ఏండ్ల నుండి గుప్తంగా చేస్తూనే ఉంటారు.. కానీ నాకు పరిచయం అయినదగ్గరి నుండి నా ఫేస్బుక్ పరిచయం మన చారిటబుల్ ట్రస్ట్ చేసే సేవలను చూసి అయ్యగారు ఇన్ని బట్టలు కార్ లో ప్రత్యేకంగా తీసుకొని వచ్చి ఇచ్చి మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయాలి అని కోరడం జరిగినది.. తన ఉద్దేశ్యం అయ్య గారు నోటి మాట ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటే ఇంకా కొందరు చూసి చేస్తారు అని తన కోరిక. ఈ కార్యక్రమం సేవా భావంతో చేసిన ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలిపినందుకు చాలా సంతోషంగా ఉంది.. ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చూసి చేయాలి అని మేము మనం అందరం కోరుకుందాం. ఈ కార్యక్రమం మన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బట్టలు అందించిన మీ సేవా గుణానికి మన చారిటబుల్ ట్రస్ట్ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 9 (అక్షరంన్యూస్):** ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ అభినందన వేడుకలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం మల్లెమడుగు, ఎదులాపురం, కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

# జనగామ గ్రామ శివారులో బొగ్గు నిల్వలను పట్టుకున్న సింగరేణి సెక్యూరిటీ



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 9/అక్షరం న్యూస్:** గోదావరిఖని సమీపంలోని జనగామ గ్రామ శివారు చెట్ల పొదల్లో అక్రమంగా బొగ్గు నిల్వలు ఉన్నాయని సోమవారం ఉదయం 5 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి ఆదేశానుసారంగా జూనియర్ ఇన్స్పెక్టర్ ఉమేష్,చందా శ్రీనివాస్ ఫస్ట్ షిఫ్ట్ జమేదర్ యాట ఓదెలు,ఇంటిలిజెన్స్ ఎం తిరుపతి,ఎన్ రాధాకృష్ణ ఎ సి టి ఎస్ టీం,ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తో కలిసి జనగామ గ్రామ శివారులలో చెట్లపొదుల లో నిల్వ ఉంచిన బొగ్గు నిలువలను స్వాధీనపరుచుకుని సీఎస్పీలో వేమెంట్ చేయగా 13600 టన్స్ అన్లోడ్ చేశారు. ఇట్టి కోల్ విలువ సుమారు 40,860 వేల రూపాయలు గా ఉంటుందని సెక్యూరిటీ ఆఫీసర్స్ తెలిపారు.





# వీరన్న లగ్గానికి వేళాయె...







- నేడు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కల్యాణం
- 18వ తేదీ వరకు జాతర, బ్రహ్మోత్సవాలు
- హాజరుకానున్న మంత్రి పొన్నం
- లక్షకుపైగా తరలిరానున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- 600 మంది పోలీసులతో బందోబస్తు

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 9 (అక్షరం న్యూస్):** కోర మీసాలు సమర్పిస్తే కోరిన కోర్కెలు తీర్చే దేవుడి గా పేరొందిన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు నేడు ప్రారంభం కానున్నాయి. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం జాతరకు ముస్తాబైంది. నేడు స్వామివారి కల్యాణం తో ప్రారంభమై 18 న అగ్ని గుండాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వీరభద్ర స్వామి దర్శనం కోసం పలు జిల్లాల నుంచి భక్తులు లక్షలాదిగా తరలిరానున్నారు. మకర సంక్రాంతి రోజున స్వామి వారిని దర్శించుకుంటే సర్వరోగ నివారణతో పాటు గా కోరిన కోర్కెలు తీరతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు వెండితో చేసిన కోర మీసాలు స్వామి వారికి సమర్పిస్తారు. ముందుగా కోనేరులో స్నానమాచరించి గండ దీపం వద్ద నూనె పోసి, కోడెను కట్టి స్వామి, అమ్మవారిని దర్శించుకుంటారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, మెదక్,హైదరాబాద్ తదితర జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.

**భక్తులకు సేవలు..**

జాతరలో ముల్కనూర్ పీహెచ్సీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు 24 గంటలు, 30 మంది వైద్య సిబ్బందితో వైద్య సేవలు అందించనున్నట్లు వైద్యాధికారి ముడిరెడ్డి రాజశేఖర్ తెలిపారు. జాతరలో పరిశుభ్రతతో పాటు తాగునీరు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో భాస్కర్ తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు హరిత హోటల్ సైతం అందుబాటులో ఉంది.

**పోలీసుల భారీ బందోబస్తు..**

వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు నేతృత్వంలో ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 600 కు పైగా పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించనున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. గుడిలోపల, ఆలయ పరిసర ప్రాంతాల్లో 30 సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. నాలుగు వైపులా చెక్ పోస్టు లు ఏర్పాటుచేసి ప్రత్యేక బలగాలతో పాటు పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాలు..**

10న వీరభద్ర స్వామి కల్యాణం,14న భోగి పండుగ,15న సంక్రాంతి, బండ్లు తిరుగుట (జాతర), 16న నాగవెల్లి, పుష్పయాగం, 17న త్రిశూల స్నానం,18న అగ్ని గుండాలు నిర్వహించనున్నారు.

### అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం..



జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం. తాగునీరు, చలువ పందిళ్లు, మూత్రశాలలు, మరుగుదొడ్లతో పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. నేడు జరిగే స్వామివారి కల్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు. జాతరకు సుమారు పది లక్షల మంది భక్తులు వస్తారని అంచనాతో వసతులు కల్పిస్తున్నాం.

**-కిషన్ రావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి**



### భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి కౌన్సిలర్ల శుభాకాంక్షలు..



**ఖమ్మం/ వైరా జనవరి 9 (అక్షరంన్యూస్):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాద్ లో తెలంగాణ భవన్ లో జరిగిన ఖమ్మం పార్లమెంటరీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న వైరా మున్సిపాలిటీ 5 వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ ,11 వార్డు కౌన్సిలర్ దారేల్లి పవిత్ర కుమారి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

- 1.750 కిలోల గంజాయి స్వాధీనం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 9/అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్రెపల్లి గ్రామం వద్దకు మంగళవారం గంజాయి అక్రమ రవాణా చేయడానికి ఒక వ్యక్తి వస్తాడనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రసాద్ సిబ్బంది అనుమానాస్పదంగా ఒక వ్యక్తి కనబడగా అతని తనిఖీ చేయగా 1.750 కిలోల డ్రై గంజాయి లభించిందని దీని విలువ సుమారు 35 వేల వరకు ఉంటుందని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. అనంతరం అతడిని విచారణ చేయగా అతని పేరు నలిమెల వినోద్ అని తెలిపాడని చెడు అలవాట్లకు గంజాయికి బానిసై గంజాయి తను తాగడం కోసం తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో ఒడిస్సా లో ఒక గుర్తుతెలియని ఓ వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోలు చేసి పెద్దపల్లి సుల్తానాబాద్ ప్రాంతంలోని అమాయకపు స్టూడెంట్స్ యువతకి ఎక్కువ ధరకు అమ్ముతానని తెలపడం జరిగిందని తెలిపారు నిందితున్ని అతని వద్ద లభించిన గంజాయి స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ కోసం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు

**నిందితుడి వివరాలు..**

నలిమెల వినోద్ తండ్రి తిరుపతి, 28 సంవత్సరాలు, బిసి-పెరక, డ్రైవర్ గ్రామం కుక్కల గూడూరు,బసంత్ నగర్,పెద్దపల్లి జిల్లా

### జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో టగ్ ఆఫ్ వార్ పోటీలు



**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 14 17 ఏళ్లలోపు బాలబాలికలకు టగ్ ఆఫ్ వార్ పోటీలు జరిగాయి. ఈ పోటీలను హెచ్ఎం జయరాజు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ కొమ్మరాజు శ్రీనివాస్ కోచ్ మహేందర్ టక్ ఆఫర్ జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ సంపత్ ఆసియా బేగం నర్మదా పిడి సంధ్యారాణి పాల్గొన్నారు ఎన్ టి పి సి జిల్లా పరిషత్ హై స్కూల్ 14 ఏళ్లలోపు బాలురు 17 ఏళ్లలోపు బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారు సుల్తానాబాద్ జట్టు రెండో స్థానంలో నిలిచింది.

### ప్రైమరీ చిన్నారులకు స్కూల్ టై బెల్ట్స్ అందజేత



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట/ అక్షరం న్యూస్/ జనవరి9 :** ఎల్లారెడ్డిపేట్ మండలం అల్మాస్ పూర్ లో గల ప్రైమరీ స్కూల్ విద్యార్థి చిన్నారులకు స్కూల్ బెల్ట్స్ మరియు టై లు ఈరోజు ఆ గ్రామానికి చెందిన సింగరవేణి కృష్ణ హరి గారు అందించడం జరిగింది. వారు మాట్లాడుతూ ముందుగా ఇవ్వన్నీ అందించిన జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు తాము చదుకున్న రోజులను గుర్తు చేస్కుంటూ జీవితం లో ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని క్రమ శిక్షణ తో ముందుకు వెళ్లాలని ఉద్దేశించడం జరిగింది రాబోవు రోజుల్లో పిల్లలకు మరిన్ని వాళ్ళ అవసరాల రీత్యా అందిస్తాం అని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామానికి చెందిన చందు బద్దుల శ్రీనివాస్ పెద్దవేణి బాబు మొగులోజి చంద్రం నరేష్ ఉత్తమ్ సాయి లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్కేపిలో సిఐ నేతృత్వంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు

- సరైన పత్రాలులేని-13 బైక్ లు సిజ్ చేసిన వైనం
- 42ఇ-చలాన్స్,1డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు
- మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి,ఎస్సైలు రాజశేఖర్, ఆంజనేయులు, చంద్రకుమార్, గంగారాం



**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణా పూర్, జనవరి9,(అక్షరం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం ఎట్టకేలకు పోలీసులు విస్తృతంగా పెద్దఎత్తున స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఆ క్రమంలో చూస్తే..రామగుండం పోలీసు కమీషనర్ ఆదేశాలు మేరకు ఆరోజు వాహనాలు తనిఖీలు యొక్క స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.కాగా మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి నేతృత్వంలో మందమర్రి సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు పట్టణంలోని రాజీవ్ చౌక్ తోపాటు ప్రధాన కూడళ్ళు ఇంకా క్యాతనపల్లి రైల్వే గేట్ దగ్గర పోలీసుల స్పెషల్ డ్రైవ్ తో వాహనాల తనిఖీలు చేశారు.ఆ తనిఖీలలో ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు,డ్రైవింగ్ లైసెన్స్ లేని,ఇన్సూరెన్స్ లేని,నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని సంబంధిత వాహనాలపై కేసులు నమోదు చేశారు.ఆ సందర్భంగా మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..వాహన తనిఖీలు నిర్వహించడమే కాక రోడ్డు భద్రత నియమాలు,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించినట్లు తెలిపారు.ముఖ్యంగా ఆ వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు,లైసెన్సులు,ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు.అదేవిధంగా ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై,డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని బైకు ఇవ్వడం,మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం,నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం,మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు.ఆ వాహన పత్రాలు కలిగి ఉండి,హెల్మెట్ ధరించిన వాహనదారులను సీఐ మహేందర్ రెడ్డి ఆనాడు ప్రత్యేకంగా అభినందనలు తెలపడం కనిపించింది.ఆ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ రెడ్డి తో పాటు రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్,దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు,మందమర్రి ఎస్సై చంద్రకుమార్,కాసిపేట ఎస్సై గంగారాం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి రూపాయలతో మల్కాపూర్ రోడ్డు నిర్మాణం ప్రారంభం





**జ్యోతి నగర్ జనవరి9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎట్టకేలకు 5వ డివిజన్లోని మల్కాపూర్ రోడ్డు నిర్మాణం ప్రారంభమైంది. పట్టణ ప్రగతి మున్సిపల్ నిధుల నుంచి ఈ రోడ్డు మంజూరు అయింది. అయితే ఎన్నికల సమయంలో ఈ రోడ్డు నిర్మాణం వాయిదా పడింది. రాజీవ్ రహదారి టీవీఎస్ షోరూం నుంచి మల్కాపూర్ బోర్డు వరకు ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. 24 ఫీట్ల రోడ్డు వేయాల్సి ఉండగా కరెంట్ పోల్స్ అడ్డం రావడంతో ప్రస్తుతం 20 ఫీట్ల వరకే వేస్తున్నారు తెలిసింది. అయితే ఇప్పుడు తారు రోడ్డు ఉండగా దాన్ని సిమెంట్ రోడ్డు గా మారుస్తున్నారు. రెండు రోజుల నుంచి శరవేగంగా రోడ్ల మన పనులు జరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం మేయర్ అనిల్ కుమార్ కార్పొరేటర్ కృష్ణవేణి రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. నిత్యం ఈ రోడ్డుపై భారీ వాహనాలు వెళుతున్నందున నాణ్యంగా రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు. అయితే 40 ఫీట్ల రోడ్డు చేయాలని గత కొంతకాలంగా స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్ టి పి సి నిధులనుంచి రోడ్డు వేయించే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరుతున్నారు 40 ఫీట్ల రోడ్డు వేసి సెంట్రల్ లైటింగ్ తో కాలనీ అభివృద్ధి జరగాలని ఈ మేరకు ఎమ్మెల్యే కృషి చేయాలని పలువురు కోరారు.

# హైదరాబాదు వెళ్లిన వైరా నియోజకవర్గ బీఆర్ యస్ నాయకులు..






**ఖమ్మం/ వైరా జనవరి 9 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్లమెంటరీ సమీక్ష సమావేశానికి మంగళవారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ శ్రేణులను ఉద్దేశించి భవిష్యత్తుపై చర్చ దిశ నిర్దేశం పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించను వ్యూహాలపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కడియం శ్రీహరి ,ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో పాటు పలువురు నాయకులు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఆశలతో తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు..



- ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అన్ని రకాలుగా మేలు..
- ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ మాట్లాడే అర్హత లేదు
- సెక్రెటరీయట్ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం/తల్లాడ జనవరి 9 (అక్షరం న్యూస్):** ఎన్నో కలలు కోరికలతో భవిష్యత్ లో మార్పు తెచ్చుకోవాలని రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ సెక్రెటరీయట్ లో ఆయన మీడియా పాయింట్ లో మాట్లాడారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గాలు, నిరుద్యోగ యువతి యువకులు,మహిళలు ఆత్మగౌరవంతో బతకాలని, ఆశలు ఆకాంక్షలు కలలు నెరవేరాలని తెలంగాణ తెచ్చుకున్నారు.వారందరి శ్రేయస్సు ఇప్పుడు మా ప్రభుత్వం ముందున్న కర్తవ్యం లక్ష్యమన్నారు.రాష్ట్ర ప్రజల అవసరాలు, భవిష్యత్ కోసమే అర్థవంతంగా ప్రతి పైసా ఖర్చు పెడతామన్నారు. కొద్దీ మంది వ్యక్తుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని వాడుకున్నారన్నారు. మాజీ మంత్రులు హైదరాబాద్ లో ఫార్ములా ఈ రేస్ క్యాన్సల్ అవ్వడం హైదరాబాద్ కు నష్టం జరిగింది అంటున్నారన్నారు. ఫార్ములా ఈ రేసు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కలిగిన ప్రయోజనం,వచ్చిన ఆదాయం చెప్పకుండా నష్టం జరిగిందని గగ్గోలు పెట్టడం సరికాదన్నారు. ఫార్ములా ఈ రేస్ ఈవెంట్ పేమేంట్ బిజినెస్ రూల్స్ కు భిన్నంగా జరిగింది.దీనిపై న్యాయ విచారణ చేసి కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫార్ములా ఈ రేస్ టికెట్లు అమ్ముకొన్న నెక్స్ జెన్ సంస్థ లబ్ధి పొందింది,ఈవెంట్ నిర్వహించిన ఫార్ములా ఈ కంపెనీ రూ.110 కోట్ల లబ్ధి పొందిందన్నారు. ఫిబ్రవరిలో జరిగే ఈవెంట్ నిర్వాహణకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం లేకుండా సంబంధిత శాఖ మంత్రి అనుమతి లేకుండా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ తో 55 కోట్ల రూపాయలు చెల్లించారన్నారు. ఈవెంట్ నిర్వహణకు 110 కోట్ల రూపాయలు ఫార్ములా ఈ కంపెనీకి



ఒప్పుకొని 55 కోట్ల రూపాయలు చెల్లించగా, మిగతా బ్యాలెన్స్ 55 కోట్ల రూపాయలు చెల్లించాలని ఫార్ములా ఈ కంపెనీ నోటీసులు పంపారన్నారు. గత పాలకులు వారి కోరికలు తీర్చు కోవడానికి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారన్నారు.బిజినెస్ రూల్స్ కు భిన్నంగా, రాష్ట్రానికి ఎలాంటి ఆదాయం రాకుండా నష్టానికి కారణం అవుతున్న ఫార్ములా ఈ రేస్ ను క్యాన్సిల్ చేయడం వల్ల హైదరాబాద్ ఇమేజ్ తగ్గిందని మాజీ మంత్రి మాట్లాడడం హాస్యస్పదంగా ఉంది. రాష్ట్రాన్ని పచ్చిగా అమ్మకానికి పెట్టిన మీరేనా ఈ మాటలు మాట్లాడేది? గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని వారి అవసరాల కోసం వాడుకున్నారు. ఫార్ములా ఈ రేస్ టిక్కెట్లు అమ్ముకొని అగ్రిమెంట్ నుంచి వైదొలిగిన నెక్స్ట్ జెన్ సంస్థ ఎవరిది? దీని వెనుక ఎవరు ఉన్నారన్న దానిపై తరువాత చెబుతాం.రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుట కోసం ఎవరికి తల వంచం. రాష్ట్ర ప్రజలకు చెందాల్సిన సొత్తును ఎవరికి ధారాధత్తం చేయడానికి. ఒప్పుకోము ద్విపక్షం మధ్యన జరిగిన ఫార్ములా ఈ రేస్అగ్రి మెంటు, నిధుల చెల్లింపుల్లో జరిగిన అవకతవకలపై న్యాయపరంగా ముందుకు వెళ్తాం. రాష్ట్రాన్ని అధోగతి చేసి ఇప్పుడు ప్రజలకు మళ్ళీ భ్రమలు కల్పించే విధంగా అసత్య ప్రచారం చేయడం ప్రతిపక్షం మానుకోవాలి. రాష్ట్రంలో ప్రజాపాలన అద్భుతంగా జరిగింది. ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి చిన్న సంఘటన లేకుండా చాలా పకడ్బందీగా నిర్వహించాం. ఐదు గ్యారంటీల హామీలకు సంబంధించిన దరఖాస్తులను ఇంటింటికి పంపిణీ చేశాం.

**దరఖాస్తులు నింపడానికి సహాయకులను నియమించాం..**

ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ మూడు ఎకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంటికో ఉద్యోగం ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు అదనంగా ఆయకట్టు ఇస్తామని హామీలు ఇచ్చి పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్కటి కూడా నెరవేర్చని గత పాలకులు నెలరోజులు నిన్నని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తుంటే జనాలు నవ్వుతున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకం ప్రారంభించాం. రాష్ట్రంలో ఇప్పటి వరకు 6.50 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం లబ్ధి పొందారు.

కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం పొందడానికి గత పాలనలో పేదలు ఇన్ లో పొలాలు పుస్తెలు అమ్ముకున్న దుస్థితిని చూశాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆ పరిస్థితి లేకుండా చేశాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ. 10 లక్షలకు పెంచడం వల్ల అనేక మందికి లబ్ధి జరుగుతున్నది రైతు బంధు కి రోజు వారిగా నిధులు విడుదల చేస్తున్నాం ..

ఒక ఎకరం ఉన్న రైతులకు ఇప్పటికే రైతు బంధు నిధులు ఇచ్చాము.రెండు ఎకరాలున్న రైతులకు రైతు బంధు నిధులు వేస్తున్నాము. విడతల వారీగా రైతులకు రైతుబంధు నిధులు ఇస్తాము.. మెడిగడ్డ పై సంబంధిత మంత్రి స్పందిస్తారు. ఈ సమావేశంలో మంత్రులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాలబ్యూరో,జనవరి9, (అక్షరం న్యూస్):** అడ్డదారిలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)సబావత్ మోతిలాల్,డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి పోలీసు,రెవెన్యూ,గనుల శాఖల అధికారులతో జిల్లాలో జరుగుతున్నా ఆ ఇసుక అక్రమ రవాణాపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆ ఇసుక అక్రమంగా తరలించడాన్ని నియంత్రించేందుకు పోలీసు,రెవెన్యూ,గనుల శాఖల అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలించే ప్రాంతాలను 24 గంటలు పర్యవేక్షించాలని,వాహనాలను తనిఖీ చేసి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల యజమానులకు 2 సార్లు జరిమానా విధించాలని,అయినప్పటికీ అక్రమ రవాణాను కొనసాగిస్తే కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు.స్థానిక అవసరాల నిమిత్తం ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అంతకు ముందు జిల్లాలోని అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నా ప్రాంతాలైన కాలేజ్ రోడ్డు,పాత మంచిర్యాల,ముల్కల్ల ప్రాంతాలను ఆయన పరిశీలించారు.ఆ కార్యక్రమంలో గనుల శాఖ అధికారి బాలు,గ్రామీణ నీటి పారుదల శాఖ ఈ.ఈ.వెంకటేశ్వర్లు,ఎపిపిలు తిరుపతిరెడ్డి,సదయ్య,మోహన్,మంచిర్యాల,హాజీపూర్ తహశిల్దార్లు కె.వై.ప్రతాప్,శశికుమార్,భూగర్భ జల శాఖ అధికారి గణేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 9:** వైద్య శాఖ అధికారులు విధి నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. వైద్యశాఖ ప్రగతి నిర్వహణ తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాఖ అధికారులు విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పనిచేయాలని నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.తొలుత తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో నిర్వహిస్తున్న వైద్య శాఖ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని గూడూరు, గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లు 30 పడకల ఆసుపత్రులుగా తమ పరిధిలో ఉన్నాయని జిల్లా వైద్య విధాన పరిషత్ పర్యవేక్షకులు డాక్టర్ వెంకటరాములు తెలిపారు.తొర్రూరు మరిపెడ ఆసుపత్రుల్లో కూడా తమ పరిధిలోకి రానున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం మెడికల్ కళాశాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సర్వేనెంబర్ 551 లో 30 ఎకరాల్లో మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు 150 మంది విద్యార్థులతో మొదటి సంవత్సరం పూర్తవగా రెండవ సంవత్సరం నిర్వహణ కొనసాగుతుందన్నారు.విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని పత్తిపాక లో హాస్టల్ వసతి కల్పించినట్టు తెలిపారు. మొత్తంగా 145 మంది సిబ్బంది తో మెడికల్ కళాశాల నిర్వాహన కొనసాగుతున్నట్లు తెలియజేశారు.ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి నిర్వహణ తీర్ను పర్యవేక్షకులు శ్రీనివాస్ వివరిస్తూ 100 పడకలతో కొనసాగుతున్న ఏరియా ఆసుపత్రిని 330 బెడ్స్ తో రోగులకు అందుబాటులోకి తెచ్చామన్నారు.అదేవిధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్, రేడియాలజీ వంటి ల్యాబ్ లతో సేవలు మరింత పెరిగినట్లు కలెక్టర్కు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరును డాక్టర్ అంబరీష వివరిస్తూ జిల్లాలో 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నట్లు మరో మూడు అదనంగా చేపట్టినట్లు తెలిపారు రెండు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఉండగా 173 సబ్ సెంటర్లు ఉన్నాయని 139 హెల్త్ వెల్నెస్ సెంటర్స్ ఉన్నాయన్నారు.టిబి వ్యాధులపై ప్రజలకు అవగాహన పెంచాలని మలేరియా ఫైలేరియా డెంగ్యూ కేసులు నమోదవ్వకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్య విధాన పరిషత్ పర్యవేక్షకులు డాక్టర్ వెంకట రాములు, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ అంబరీష, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పలువురు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లాడ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆర్జేడీ





**ఖమ్మం/తల్లాడ జనవరి 9 (అక్షరంన్యూస్):** తల్లాడ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం వరంగల్ ఆర్ జెడి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం అయ్యే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. విద్యార్థుల ప్రగతిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి విద్యుత్ ఉద్యోగుల వాలీబాల్ పోటీల్లో ఖమ్మం జట్టు ముందంజ..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 9 (అక్షరంన్యూస్):** ప్రతీ సంవత్సరం విద్యుత్ ఉద్యోగుల కు నిర్వహించే క్రీడా పోటీల్లో భాగంగా మహబూబాబ్ నగర్ లో మంగళ వారం జరిగిన వాలీబాల్ పోటీల్లో జిల్లా జట్టు తన ప్రతిభ కనబర్చి ముందంజలో నిలిచింది. తొలుత ఖమ్మం సర్కిల్, ఆతిద్య మహబూబ్ నగర్ (ఓ ఎం సి) జట్ల మధ్య జరిగిన పోటీలో ఖమ్మం జట్టు 15-4,15-5 స్కోర్ తో విజయం సాధించింది. అదేవిధంగా రెండవ మ్యాచ్ లో ఖమ్మం, నిజామాబాద్ జట్లు తలపడగా 15-8,15-6 స్కోర్ తో ఖమ్మం జట్టు గెలుపొందింది. అదేవిధంగా మూడవ మ్యాచ్ లోఖమ్మం, నల్గొండ జట్లు పోటీపడగా నల్గొండ జట్టు 15-8,15-9 స్కోర్ కే పరిమిత మై ఓటమి పాలైంది.అదేవిధంగా నాల్గవ మ్యాచ్ లో ఖమ్మం, కరీంనగర్ జట్లు తలపడగా ఖమ్మం జట్టు 15-9,15-3 స్కోరు తో విజయ కేతనం ఎగుర వేసింది.ఈ పోటీల్లో ఖమ్మం జట్టు క్రీడా కారులు కోచ్ ప్రకాష్, మేనేజర్ బానోత్ ఉపేందర్ ల ఆధ్వర్యంలో టీమ్ స్పిరిట్ ప్రదర్శిస్తూ విజయ పరంపను కొనసాగిబచారు.కాగా ఈ పోటీలను టిఎస్ఎస్పిడిసీల్ చైర్మన్, ఎండీ ముషారఫ్ అలీ ఫారుఖీ ముఖ్య అతిథిగా

హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగులకు ప్రతీ సంవత్సరం పోటీలను నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగానే పలు క్రీడల పోటీలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ని ప్రదర్శిస్తూ ఈ పోటీలను విజయ వంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సెంట్రల్ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షులు సి. శ్రీనివాస రావు, ప్రాజెక్ట్స్ అండ్ ఐటి డైరెక్టర్ టి.శ్రీనివాస్,ప్రాజెక్ట్స్ అండ్ ఐటి డైరెక్టర్ టి.శ్రీనివాస్,రూరల్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ పి. భిక్షపతి, మహబూబ్ నగర్ ఎస్.ఈ ఎన్. శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పూజలో పాల్గొన్న శాసనసభ్యులు మురళి నాయక్

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 9:** గుడి నిర్మాణ పూజా కార్యక్రమంలో శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మహబూబాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తీర్థాల సత్యనారాయణ లు పాల్గొన్నారు. మంగళవారం పట్టణంలోని గాయత్రి గుట్ట ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి గుడి నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో శాసనసభ్యులు భూక్య మురళినాయక్, పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, %ఖ్రూ% సత్యనారాయణ ,13వ వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, కో అప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, లక్ష్మినారాయణ, అనుమాల వెంకటేశ్వర్లు, చిదిరాల శరత్, వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.




# మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన నవ జీవన ప్రియ...



**ఖమ్మం/ వైరా జనవరి 9 (అక్షరంన్యూస్):** సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ దంపతుల కూతురు నవ జీవన ప్రియ (దొంతు ప్రియాంక) ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేశారు. మంగళవారం నవ జీవన ప్రియ మరణాంతరం తన మొత్తం శరీరాన్ని మమత మెడికల్ కళాశాలకు దానం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పిన సామాజిక బాధ్యత, అభ్యుదయ భావాలు, ఆదర్శాల స్ఫూర్తితో జీవించి ఉన్నప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని తన శరీరాన్ని దానం చేశానని అన్నారు. చనిపోయిన తర్వాత మన శరీరం నిరుపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య పరిశోధనలకు ఉపయోగపడటం భవిష్యత్తు తరాలకు మేలు చేస్తుందని అన్నారు. 27 సంవత్సరాల చిన్న వయస్సులోనే ఉన్నతంగా ఆలోచించి శరీరాన్ని దానం చేసిన ప్రియను మమత మెడికల్ కాలేజీ డాక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు గుడిమెట్ల రజిత, డాక్టర్ ఉదయ్, డాక్టర్ కల్పన, ఎడ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన పల్లెం



- రాజలింగును అభినందించిన కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాలబ్యూరో,జనవరి9,(అక్షరం న్యూస్):** ఈ ఏడాది జనవరి 4వ తేదీ నుంచి 7వరకు హైదరాబాద్లో జరిగిన మాస్టర్స్ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో మంచిర్యాల జిల్లాలొని మందమర్రికి చెందిన సీనియర్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పల్లెం రాజలింగు 75 ప్లస్ విభాగంలో సింగిల్స్,డబుల్స్ విభాగంలో ఫైనల్ చేరుకొని గ్రేట్ విన్నర్ గా నిలిచాడు.దాంతో ఆ క్రీడాకారుడు రెండు గోల్డ్ మెడల్ సాధించి ట్రోఫీని కైవసం చేసుకున్నారని మంగళవారం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏసిపి ఎడ్ల మహేష్,ప్రధాన కార్యదర్శి పుల్లూరి సుధాకర్ తెలిపారు.ఆ నేపద్యంలోనే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించిన ఆ క్రీడాకారున్ని ఆ రోజు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో పల్లెం రాజలింగు క్రీడాకారున్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్,జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు.ఆ తరుణంలో మార్చిలో హర్యానాలో జరగనున్నా మాస్టర్స్ బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి పోటీలలో పల్లెం రాజు లింగు తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొంటున్నట్లు సెక్రటరీ పుల్లూరు సుధాకర్ తెలిపారు.అలాగే జాతీయ స్థాయికి ఎంపికైన రాజలింగును జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు గాజుల ముఖేష్ గౌడ్,భాస్కర్ల వాసు,బండ మీనా రెడ్డి,సత్యపాల్ రెడ్డి,రమేష్ రెడ్డి,మధు,కృష్ణ,హర్ష,లక్ష్మీనారాయణ, నరేందర్ లు ఒక ప్రకటనలో అభినందించారు.

## కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన విశ్వ భారతి విద్యార్థులు




**జ్యోతి నగర్ జనవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఈనెల 7న పరకాల లో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే కాంపిటీషన్లో ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందినవిశ్వభారతి హై స్కూల్ విద్యార్థులు పాల్గొని ముగ్గురు విద్యార్థులు ఎం హర్షిత్ , ఎన్ గౌతమ్, కే విష్ణువర్ధన్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, కరాటే మాస్టర్ మొండయ్య ని పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ అభినందించారు.

## డాటా నమోదు, ఏ చిన్న పొరపాటు లేకుండా ఖచ్చితత్వంతో చేయాలి..

- జిల్లా కలెక్టర్ పి.వి గౌతమ్



**ఖమ్మం /తల్లాడ జనవరి 9 (అక్షరంన్యూస్):** డాటా నమోదు, ఏ చిన్న పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, ఖమ్మం రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో చేపడుతున్న డాటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ని దరఖాస్తులు ప్రజాపాలన పోర్టల్ లో నమోదు చేసింది, ఏమైనా సందేహాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్, ఆధార్ కార్డు నెంబర్లు జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఫిజికల్ దరఖాస్తులో ఉన్న వివరాలు సరితూగాలన్నారు. డాటా ఎంట్రీ నివేదిక ను ప్రత్యేక అధికారులు ర్యా%శీ%డంగా సూపర్ చెక్ చేయాలని, డాటా ఎంట్రీపై పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. పరిశీలనలో దరఖాస్తులను డాటా ఎంట్రీ ఆపరేటర్లు సూచించిన ప్రదేశంలో మాత్రమే నమోదు ప్రక్రియ చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, కొనిజర్ల ఎంపిడివో మహాలక్ష్మి, తహసీల్దార్ తఫజుల్ హుస్సేన్, అధికారులు ఉన్నారు.

## విద్యుత్ కనెక్షన్లు లేని గృహాలకు కలెక్షన్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలి..

- జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్





**ఖమ్మం /తల్లాడ జనవరి 9 (అక్షరంన్యూస్ ):** విద్యుత్ కనెక్షన్లు లేని గృహాలకు కనెక్షన్లు ఇచ్చేలా శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యుత్ శాఖ అధికారులతో గృహజ్యోతి, మిషన్ భగీరథ, గిరివికాసం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లను విద్యుత్ కనెక్షన్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రజాపాలన అభయహస్తం క్రింద దరఖాస్తుల స్వీకరణ చేసినట్లు తెలిపారు. స్వీకరించిన దరఖాస్తుల్లో కొన్నింటికి విద్యుత్ సర్వీస్ మీటర్ నెంబర్ పొందుపర్చలేదని తెలిపారు. సర్వీస్ కనెక్షన్ పొందుపర్చక పోవడానికి కారణాలు విశ్లేషించాలన్నారు. ఒకే ఇంటిపై రెండు కనెక్షన్లు ఉన్నవా, విద్యుత్ కనెక్షన్ తీసుకోలేదా, కనెక్షన్ తీసుకొని ఏ కారణం చేతనైన మీటర్ రద్దు అయిందా కారణాలు తెలుసుకోవాలన్నారు. బ్లాంక్ దరఖాస్తులపై సదరు దరఖాస్తుదారులతో మాట్లాడి తగుచర్యలు తీసుకోవాలన్నారు. బిల్ స్టాప్ కనెక్షన్ల విషయమై, వినియోగదారులతో సెటిల్ చేసుకొని, క్రొత్త మీటర్ కు దరఖాస్తు చేయించాలన్నారు. ఇంటి నెంబర్ ఉండి, ఇల్లు పేరు తండ్రి, కుటుంబీకుల పేరుతో ఉన్న కారణంగా మీటర్లు ఇవ్వనిచోట, వెంటనే మీటర్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ క్రింద సత్తుపల్లి పట్టణ ప్రాంతానికి తొగుట నుండి నీటి సరఫరా ఉండగా, రామచంద్రపురం, గందుగులపల్లి ల వద్ద సంప్ లు ఉండగా, విద్యుత్ సమస్యల కారణంగా త్రాగునీటి సరఫరాపై ఇబ్బందులు ఉన్నాయన్నారు. చింతకాని, చిన్నమండవ, జాలిముడి, జమలాపురం సీపీడబ్ల్యూ పథకాలను పునరుద్ధరణకు విద్యుత్ చార్జీల ఏరియర్స్ పై తగుచర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, మిషన్ భగీరథ అధికారులు జాయింట్ తనిఖీలు చేసి, సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గిరివికాసం క్రింద జిల్లాలో 271 యూనిట్లకు విద్యుత్ కనెక్షన్ల కొరకు ఫీ చెల్లించగా, 261 కనెక్షన్లు ఇచ్చినట్లు, మిగతా కనెక్షన్లు వెంటనే ఇవ్వాలన్నారు. జిల్లాలో 67 పాఠశాలలకు విద్యుత్ కనెక్షన్లు లేనట్లు, అట్టి పాఠశాలలు సందర్శించి,త్వరితగతిన విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. జిల్లాలో 958 అంగన్వాడీ కేంద్రాలకు స్వంత భవనాలు ఉండగా, 236 కేంద్రాలకు విద్యుత్ మీటర్లు ఉన్నట్లు, మిగతా కేంద్రాలకు వారం రోజులలోపు విద్యుత్ మీటర్లు అమర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 500 పాఠశాలలకు సోలార్ ప్యానెళ్ళు ఉన్నట్లు, వాటిని ర్యాన్డంగా పరిశీలించి, పనిచేయుచున్నావా, నెట్ మీటర్ బిల్లింగ్ అవుతుందా నివేదిక సమర్పించాలన్నారు. హై బిల్లింగ్, అబ్ నార్మల్ బిల్లింగ్ లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లాలో క్రొత్తగా 56 హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణం చేస్తున్నట్లు, ఇప్పటికి 14 చోట్ల విద్యుత్ మీటర్ల కొరకు అప్లై చేయగా, 11 చోట్ల మంజూరయినట్లు, మిగతా చోట్ల ఆరోగ్య శాఖవారికి అవగాహన కల్పించి, త్వరితగతిన విద్యుత్ మీటర్లు అమర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఇ కె. రమేష్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివకుమార్, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, విద్యుత్ శాఖ డిఇ లు బాబురావు, రామారావు, కృష్ణ, నాగేశ్వరరావు, రాములు, ఎస్ఏఓ శ్రీధర్, ఏఇలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా డిస్ట్రిక్ట్ మెన్ అండ్ ఉమెన్ మాస్టర్స్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ 2024..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 9 (అక్షరంన్యూస్):**
ఖమ్మం జిల్లా స్థాయి 2024 ఛాంపియన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా కవర్తపు మురళి , మహమ్మద్ అశ్రిఫ్ పాల్గొన్నారు. క్లాసిక్ జిమ్ నిర్వాహకులు మనోజ్ ఆధ్వర్యంలో 2024 ఖమ్మం డిస్ట్రిక్ట్ మెన్ అండ్ ఉమెన్ మాస్టర్స్ బెంజ్ ప్రెస్ ఛాంపియన్ ప్రారంభోత్సవం సందర్భంగా కార్పొరేటర్ కవర్తపు మురళి , సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అశ్రిఫ్ , జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్ హుస్సేన్ , నాయక్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కోడె మొక్కుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని కోడెలకు మాత్రమే వినియోగించుకోవాలి...!

- గోరక్షణ నే ధర్మ రక్షణ
- వి హెచ్ పి క్షేత్రము ప్రముఖ యాదగిరిరావు




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 09 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో స్వామివారికి ప్రీతికరమైన కోడెల పట్ల అధికారుల వ్యవహరిస్తున్న తీరు విశ్వహిందూ పరిషత్ ఖండిస్తుంది. వారు మాట్లాడుతూ సంవత్సరానికి 20 కోట్ల పైబడి కోడె మొక్కులు ద్వారా రావడం జరుగుతుంది. కానీ గోశాల నిర్వహణకు కోటి రూపాయలు కూడా ఖర్చు చేయకపోవడం బాధాకరం, కోడెలు పౌష్టికంగా, ఆరోగ్యవంతంగా లేకపోవడం వల్ల తరచుగా చనిపోతున్నాయి దీనితో భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి.

గత కొద్ది రోజులు గా వివిధ పత్రికల్లో కోడెల అక్రమ రవాణా తెలిసి ఈరోజు తిప్పాపురం గోశాల మరియు కట్ట కింద గోశాల లో పర్యటించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఆలయ ఏఈఓ బ్రహ్మంగారి శ్రీనివాస్ తో మాట్లాడుతూ గోశాలలో తగినంత సిబ్బంది లేకపోవడం, పచ్చగడ్డి, పూర్తిస్థాయి వైద్యుడు లేకపోవడం గురించి మరియు మొక్కుగా చెల్లించుకున కోడెలు స్థానిక రైతులకు ఇవ్వాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గోరక్ష అధ్యక్షుడు ఈసంపల్లి వెంకన్న విభాగ కార్యదర్శి ఊట్నూరి రాధాకృష్ణారెడ్డి నాయకులు గడప కిషోర్ రావు, రాములు గౌడ్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రిన్సిపల్ జడ్జిని కలిసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 9:**
మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా అద్వైత్ కుమార్ సింగ్ పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కోర్టును సందర్శించి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో నేడే సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవం

**- సిరిసిల్ల శాసనసభ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాకా**

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ఎల్లారెడ్డిపేట/అక్షరం న్యూస్/జనవరి:9 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బుధ , గురు వారం రెండు రోజుల పాటు జరిగే సిల్వర్ జూబ్లీ వార్షికోత్స వ సాంస్కృతిక కార్యక్రమాలకు సిరిసిల్ల శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నట్లు విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఎండి లతీఫ్ తెలిపారు , ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎండి లతీఫ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో పట్టణాలకు దీటుగా కార్పొరేట్ స్థాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నెలకొల్పి అందరి ఆదరాభిమానాలు చూరగొని 25 సంవత్సరాలు కావస్తున్న శుభ సందర్భంగా సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవాలను పురష్కరించుకుని పాఠశాల విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు , ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ , జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, ఎంపీపీ పిల్లి రేణుక కిషన్. జెడ్ పి టి సి సభ్యులు చీటీ లక్ష్మణరావు ,మండల విద్యాశాఖాధికారి రఘుపతి , స్థానిక సర్పంచ్ నేవూరి వెంకట్రెడ్డి, . స్థానిక ప్రజా ప్రతినిధులను , నాయకులను , స్థానిక ప్రెస్ క్లబ్ ప్రతినిధులను , విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్నట్లు కరెస్పాండెంట్ లతీఫ్ తెలిపారు



# ఈనెల 15 నుండి పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ నిరవధిక బంద్

**- పాలిస్టర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మండల సత్యం**

**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి -9 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర పరిశ్రమలో నెలకొన్న ఆర్థిక మంద్యం మూలంగా జనవరి 15 నుండి నిరవధిక బంద్ చేపడుతున్నట్లు సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మండల సత్యం, దేవదాసులు తెలిపారు. మంగళవారం అసోసియేషన్ అత్యవసర సమావేశంలో నిరవధిక నిర్వహించేందుకు కార్యవర్గం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల సత్యం మాట్లాడుతూ పాలిస్టర్ వస్త్ర పరిశ్రమలో మాంద్యం మూలంగా నిల్వలు పేరుకపోయాయని ఇలాంటి పరిస్థితుల్లో పరిశ్రమ నడిపే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. అత్యవసర సమావేశం నిర్వహించి హైదరాబాద్ మార్కెట్లో పాలిస్టర్ ఉత్పత్తులకు గిరాకి లేకుండా పోయిన పరిస్థితుల్లో పరిశ్రమను నడపలేకపోతున్నామని తెలిపారు. మరమగ్గాలతో పాటు అనుబంధంగా ఉన్న వార్పిన్ యూనిట్లను జనవరి 15 నుండి నిరవధికంగా బంద్ చేపడుతున్నట్లు సిరిసిల్ల పాలిస్టర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మండల సత్యం ఎల్లండి దేవదాసులు తెలిపారు. అసాములు కార్మికులు సహకరించాలని కోరారు.



# విద్యాభివృద్ధికి ఫాతిమా షేక్

**- సామాజిక సంఘసంస్కర్త ఫాతిమా షేక్...**
**- సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**

**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 9.** చదువుతోనే సమ సమాజ నిర్మాణం ఏర్పాటవుతుందని, మహిళ విద్యాభివృద్ధికి కృషి చేసిన ఫాతిమా షేక్ గొప్ప సామాజిక సంఘసంస్కర్త అని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు, భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 193వ జయంతి సందర్భంగా మంగళవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫాతిమా షేక్ చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, జిల్లా కేంద్రంలో ఆల్ అన్సార్ యూత్ మరియు మా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని ఫాతిమా షేక్ చిత్ర పటానికి పూలమాల వేసి ప్రసంగించారు, ప్రాచీన కాలంలో విద్య సామాన్యులకు అందని ద్రాక్షగా ఉండేదని అలాంటి తరుణంలో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే దంపతులతో కలిసి సమాజంలో ఎదురయ్యే అసమానతలను రూపుమాపుతూ మహిళా అభ్యున్నతికి ఫాతిమా షేక్ కృషి చేశారని తస్లీమా అన్నారు.సాంఘిక దురాచారాలపై అలుపెరుగని పోరాటం చేసి మహిళ విద్యాభివృద్ధికి ఫాతిమా షేక్ కృషి చేశారని ఆమె సేవలను తస్లీమా కొనియాడారు,ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, మహిళలు, ఆల్ అన్సార్ యూత్ మా అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు తప్పట్ల వీరన్న, బండారు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




# నాణ్యతలేని మన ఊరు- మన బడి నిర్మాణాలు

**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, జనవరి 9( అక్షరం న్యూస్ ):**పినపాక మండలంలో మన ఊరు-మనబడి నిర్మాణాలకు సంబంధించి అవినీతి కంపు కొడుతున్న అనేక కథనాలు వివిధ పత్రికల్లో ప్రచురితమై వస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం చేగర్షల ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు.మన ఊరు-మనబడి పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో పనులు పూర్తిచేసి నెలలు గడవకముందే గోడలు పగులుతున్న దృశ్యాలను పరిశీలించారు.పాఠశాలలో ఎక్కడ చూసిన అధికారుల అవినీతి మరకలతో,బిఆర్ఎస్ నాయకుల కాసుల కక్కుర్తితో బడి పిల్లల బడి నాసిరకంగా పగుళ్ళు దర్శనమిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేగర్శల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిని అడిగి కాంట్రాక్టర్లు ఇష్ట రాజ్యాంగ ప్రవర్తిస్తున్నారన్న సమాచారం పై స్థానిక ఉపాధ్యాయులని సంప్రదించగా విస్తుపోయే అనేక విషయాలు తాము తెలుసుకున్నామన్నారు. మండల స్థాయి ఓ బిఆర్ఎస్ నేత ఒత్తిడితోనే చేగర్శల పాఠశాలకి 17 లక్షల రూపాయలు పైగా గుత్తేదారుకి బిల్లులు చెల్లించారని, ఇంకా 3 లక్షల రూపాయలు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందని అన్నారని తెలిపారు. బిల్లుల చెల్లింపులు నిర్మాణాల్లో అడుగడుగునా ఉన్న అవకతవకలను ప్రశ్నించిన ఉపాధ్యాయులను రాజకీయ ఒత్తిళ్లతో భయభ్రాంతులకు గురి చేశారని తెలిసిందని, ఇసుక,సిమెంటు,కంకర, ఐరన్ నాణ్యత ప్రమాణాలను దగ్గరుండి పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి జేబులు నింపుకొని తూతూ మంత్రంగా మన ఊరు-మన బడి నిర్మాణ పనులను గాలికి వదిలేసారని స్పష్టంగా తెలుస్తోందన్నారు.నాణ్యతలేని ఇటుకలు,నిర్మాణానికి పనికిరాని ఇసుకతో నిర్మాణాలు చేపట్టడం వలనే గోడలు పగులుతున్నాయని, నిర్మాణాలు జరిగేటప్పుడు ఇంజనీరింగ్ శాఖ అధికారులు గానీ,మండల విద్యాశాఖ అధికారి కానీ, అవినీతి అక్రమాలకు కాంట్రాక్టర్ తో కుమ్మకావటం వలనే ఇలా జరిగిందని అధికారుల తీరును దుయ్యబట్టారు.గత ప్రభుత్వ పాలకులతో, అధికారులు కుమ్మక్కయ్యారని,కోట్ల రూపాయల ప్రజాధనం దండుకుంటున్నా,అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుందని అన్నారు.అవినీతితో నిండిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి,కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, ప్రభుత్వం మారిన,అధికారుల తమ పనితీరు మార్చుకోకపోవడం పై బహిరంగంగానే విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయల ప్రజాధనం కొల్లగొట్టిన వివిధ శాఖల పనితీరుపై, అవినీతి నాయకులకు అండగా ఉన్న పలు శాఖల అధికారుల అక్రమాలపై త్వరలో, శాఖల వారీగా ఒక పూర్తి స్థాయి నివేదిక తయారు చేస్తున్నామని, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లి, అవినీతికి పాల్పడ్డ కాంట్రాక్టర్ల నుండి నిధులు రికవరీ చేసి, వారికి సహకరించిన విద్యాశాఖ అధికారులను, ప్రజాధనం కొల్లగొడుతున్న పట్టించుకోని ఇంజనీరింగ్ శాఖల అధికారులను సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీను, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, పోలెబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.



# యువత అవకాశాలను అందిపుచ్చుకొని లక్ష్యాలను సాధించాలి

**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి.09:** యువత అవకాశాలను అందిపుచ్చుకొని లక్షలను సాధించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి వెంకటేశ్వర్లు సూచించారు. విజయవంతమైన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు మంగళవారం మై భారత్ వికసిత్ భారత్ అనే అంశం పైన నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబాబాద్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో ముఖ్య అతిథిగా కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ . బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అవకాశాలను అందిపుచ్చుకుని లక్ష్యం సాధించాలన్నారు. అందుకు నెహ్రూ యువ కేంద్రం మంచి వేదికని అన్నారు. పై అంశంపై నిర్వహించిన పోటీలో బి. నవ్య జిల్లా స్థాయి విజేతగా నిలువగా విజేతను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్. రంగా రెడ్డి, వి.రాజేందర్, సత్యనారాయణ , గొంగళ్ళ అశోక్, అలువాల తేజస్వి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాలు ప్రచారం చేసి ఎమ్మెల్యేగా గెలిచినట్లు కాదు: పొన్నం

**- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితేల సతీష్ కుమార్.**
**- మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్**



**హుస్నాబాద్ /సిద్దిపేట జనవరి 09(అక్షరం న్యూస్ ):** అబద్ధాలు ప్రచారం చేసి ఎమ్మెల్యేగా గెలిచినట్టు కాదని మంత్రి పొన్నం ప్రభాకర్,మీరు ఒక బాధ్యతగల మంత్రి పదవిలో ఉండి, పూర్తిగా తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని తెలియకుండా తప్పుడు ఆరోపణలు చేస్తే బాగుండదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ అన్నారు.హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోయినపల్లి వినోద్ కుమార్ తన అన్న కూతురు సరితరావు అనే యువతికి జెన్ కో లో ఏఈ ఉద్యోగం ఇప్పించారని తప్పుడు ఆరోపణలు చేయడం పద్ధతి కాదని, అసలు బోయినపల్లి వినోద్ కుమార్ కి అన్న లేదని.. ఇక అన్న కూతురు ఎక్కడ నుంచి వస్తుందని బోయినపల్లి అనే ఇంటి పేరు ఉంటే బంధువు అయినట్టేనా అని దుయ్యబట్టారు. వ్యవధి కాలంలోనే మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తీవ్రంగా ఖండించారు. అయినా కూడా మీరు కావాలని రాజకీయ దురుద్దేశ్యంతో ఆరోపణలు చేస్తున్నారు.

మీరు ఎన్ని ఆరోపణలు చేసిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కడిగిన ముత్యంలాంటి వ్యక్తి అని పేర్కొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంకా ఎమ్మెల్యే ఎన్నికల్లోనే ఉన్నట్లు మాట్లాడుతున్నారని,మంత్రి అనే బాధ్యత లేకుండా మాట్లాడటం భావ్యం కాదన్నారు.అయ్యా మంత్రి పొన్నం ప్రభాకర్ మీరు మరోసారి ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే తాము కూడా మాటకు మాట సమాధానం చెప్పే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు.

పొన్నం ప్రభాకర్ కి రాబోయే పార్లమెంట్ ఎన్నికలు కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే ఎన్నికల్లో మాట్లాడినట్టు అబద్దాలు మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గములో ఇప్పటి వరకు ఎస్టీ రోడ్లు, సీడీపీ నిధులు,ఇతర అభివృద్ధి కోసం వచ్చిన నిధులన్నీ రద్దు చేయించారని పేర్కొన్నారు.

## గొప్ప నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించిన ... మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్



**ఖమ్మం/ తల్లాడ జనవరి 9 (అక్షరంన్యూస్): ఖమ్మం :** నగరంలో 2024 గొప్ప నూతన సంవత్సర క్యాలెండర్ లను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు . అందరూ కలిసిమెలిసిగా ఉండి ఒకే మాట మీద నిలబడి గౌడ్ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షుడు గుడుద శ్రీనివాస్ గౌడ్ , గోపా ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకటేశ్వర్లు గౌడ్ , ప్రముఖ కాంగ్రెస్ నాయకులు వడ్డబోయిన నరసరావు గౌడ్ , గౌడ సంఘ పెద్దలు బోడపట్ల వెంకన్న గౌడ్ , గోపా ఉపాధ్యక్షులు బలగాని శ్రీనివాస్ గౌడ్ , దుర్గా ప్రసాద్ గౌడ్ , గడ్డం రాజశేఖర్ గౌడ్ , మధు గౌడ్ , జనార్దన్ గౌడ్ , చంద్రశేఖర్ గౌడ్ , రమేష్ గౌడ్ , వెంకటాద్రి గౌడ్ , గోపా కన్వీనర్ మార్గము లింగయ్య గౌడ్ , అడ్వకేట్ విహెచ్పి నాయకులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# జాతర పనులపై శీతకన్ను

**- ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం**
**- ఇంకా పూర్తికాని రోడ్డు మరమ్మత్తులు**
**- నత్త నడకన సాగుతున్న రోడ్డు పనులు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 9 (అక్షరం న్యూస్):** కొత్తకొండ జాతర పనులు నత్తనడకన సాగుతున్నాయి. జాతర నిర్వహణలో ఆర్ అండ్ బి అధికారులు చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో పనులకు పొంతన ఉండడం లేదు. నేటి నుండి కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొత్తకొండ గ్రామానికి వచ్చే రోడ్డు మార్గాల్లో పూర్తిస్థాయిలో రోడ్లపై గుంతలు, మరమ్మత్తులు, తదితర పనులన్నీ పూర్తి చేస్తామని చెప్పిన ఆర్ అండ్ బి అధికారులు ఆ లక్ష్యాన్ని చేరుకోలేక చతికిలపడ్డారు. ప్రమాదాలకు నెలవుగా ఉన్న ప్రదేశాలు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతరకు వచ్చే భక్తులకు రోడ్డు మార్గాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. మండలంలోని ముల్కనూర్ గ్రామం నుండి కొత్తకొండకు వెళ్లే మార్గమధ్యంలో ముత్తారం గ్రామ ప్రారంభ పరిధిలో గతంలో రోడ్డు కోతకు గురై గుంతలా ఏర్పడి ప్రమాదకరంగా మారింది. గత జాతర సమయంలో ఇదే ప్రదేశంలో రోడ్డు ప్రమాదం జరిగి, ఎల్కతుర్తి మండలం ఇంద్ర నగర్ గ్రామానికి చెందిన అంబాల శ్రీకాంత్ చనిపోయాడు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని జాతర ఏర్పాట్లపై నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్ అండ్ బి అధికారులపై మండిపడ్డా వారి తీరు మాత్రం మారడం లేదు. నేటి నుండి జాతర ప్రారంభం కాబోతుంది. ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుండి లక్షల్లో భక్తులు తరలివస్తారు. ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో పనులు పూర్తికాలేదు. జాతరకు వెళ్లే రహదారులు అధ్వాన్నంగా ఉండడంతో భక్తులు అసహన వ్యక్తం చేస్తున్నారు.







## జోరుగా కల్తీ మద్యం విక్రయాలో మొదటి స్థానం వేములవాడ....!

**- నామ మాత్రంగా ఎక్సైజ్ అధికారుల తనిఖీలు**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 9 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండల కేంద్రంలో కల్తీ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

నిత్యం వేలాది మంది భక్తులు రాజన్న దేవస్థానం కి వస్తు ఉంటారు ఇదే అదునుగా చూసిన వైన్స్ షాప్ యజమానులు మద్యాన్ని కల్తీ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అని ప్రజలు వాపోతున్నారు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. అని షాపు ముందు పెద్ద గందర గోళమే చేశారు.

వేములవాడ మండల కేంద్రంలో కల్తీ మద్యాన్ని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖాధికారులు విఫలం చెందారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లోని వైన్‌షాపుల నుంచి గట్టిగానే ముడుపులు ముడుతున్నాయని పలువురు తీవ్ర విమర్శలు చేస్తున్నారు అత్యధికంగా అమ్ముడుపోయే బ్రాండ్లలో చీప్‌లిక్కర్ కలుపుతున్నారని, కొన్ని వైన్స్‌ల్లో నీళ్లు కలిపిన మద్యం విక్రయాలు జరుపుతున్నారని సమాచారం. ఉదయం 10 గంటలకు ముందు, రాత్రి 10 గంటల తర్వాత మద్యం కల్తీ చేస్తున్నారని తెలుస్తున్నది. మద్యం సీసాల పైన సీళ్లు ఉండగానే చాకచాక్యంగా మూతలు తొలగించి అందులో కొంత మద్యాన్ని తీసి దానిని మరో సీసాలో పోస్తున్నారని, వాటిల్లో చీప్‌లిక్కర్ కలిపి మళ్లీ యథావిధిగా షాపుల్లో పెట్టి మద్యం ప్రియులకు విక్రయిస్తున్నట్లు సమాచారం.

**అనారోగ్య సమస్యలు..**

కల్తీ మద్యం ద్వారా ఆయా షాపుల యజమానులు రోజుకు 20 నుంచి 30 వేల రూపాయల వరకు ఆదాయం పొందుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. కల్తీ మద్యం వల్ల మద్యం ప్రియులు తీవ్రమైన తలపోటుకు గురవుతున్నారు. ఎసిడిటీ, కాళ్లు, చేతులు విపరీతంగా లాగడం వంటి అనారోగ్య సమస్యల బారిన పడుతున్నరు.

కల్తీ మద్యం విక్రయిస్తూ పట్టుబడిన వైన్స్ యజమానులకు జరిమానాలు మాత్రమే విధిస్తున్నారు. లైసెన్స్‌లను రద్దు చేసే నిబంధన లేకపోవడంతో కల్తీ మద్యం విక్రయాలకు నియంత్రణ లేకుండాపోయింది. అధికారులను వైన్స్ షాపుల యజమానులు మచ్చిక చేసుకుంటుండడంతో పెద్దగా తనిఖీలు చేపట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం విధించే టార్గెట్లపైనే అధికారులు దృష్టి పెడుతున్నారు తప్ప కల్తీ మద్యం అమ్మకాలపై ప్రత్యేకించి తనిఖీలు చేయకపోవడంతో మద్యం ప్రియుల ఆరోగ్యం గుల్లఅవుతున్నది. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి కల్తీ మద్యం అమ్మకాలను నివారించి, కల్తీకి పాల్పడుతున్న వైన్‌షాపుల లైసెన్సులను రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.





## తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లాడ ,మల్లారం గ్రామాలలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం...



**ఖమ్మం/తల్లాడ జనవరి 9 (అక్షరంన్యూస్):** తల్లాడ, మల్లారం గ్రామపంచాయతీల నందు గత పది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలు జరుగుతున్న పథకాలపై వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో వైద్య ఆరోగ్య శాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఆశా కార్యకర్తలు సెకండ్ ఏఎన్ఎం లు, పల్లె దవాఖానలో పనిచేస్తున్న వైద్యులు ఎం.ఎల్.హెచ్.పి లు ఈ జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నియమించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆరోగ్య ఉప కేంద్రాలు అన్ని ఆరోగ్య స్వస్థత కేంద్రాలుగా మార్చబడి వాటి ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు





వైద్య సౌకర్యాలు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా క్షయ వ్యాధి నిర్మూలన సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాల పంపిణీ బిపి, డయాబెటిక్ మందుల పంపిణీ మరియు 2025 నాటికి టిబి ముక్తభారత్ లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని

తెలియజేశారు. వివిధ జాతీయ బ్యాంకుల ద్వారా బీమా సౌకర్యం సెర్ప్ డిపార్ట్మెంట్ ద్వారా డ్వాక్రా మహిళలకు లోన్ లిపించడం ఈజీఎస్ డిపార్ట్మెంట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో డంపింగ్ యార్డు లు పల్లె ప్రకృతి వనాలు రహదారుల నిర్మాణం మొదలైనవి చేపడుతున్నట్లు సంబంధిత శాఖల అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి పొట్టేటి సంధ్యారాణి , ఎంపీటీసీ రఘుపతి రెడ్డి, మల్లవరం గ్రామ సర్పంచ్ శ్రీమతి సామ్రాజ్యం, ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్, ఎస్బిఐ ఆంధ్ర బ్యాంక్ మేనేజర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది. పోస్టల్ శాఖ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పోస్టల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.